అమృతాంజనమే
శాశ్వతమందు
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
నొప్పులకు
దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 161 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 11-9-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

భారత పాకిస్తాన్ల స్నేహం వర్ధిల్లాలని నూన్ ఆకాంక్ష

సమాలోచనలు సంతృప్తికరంగా సాగుతున్నట్లు విషయజ్ఞుల విశ్వాసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత పాకిస్తాన్ దేశాల మధ్య బహుకాలం స్నేహసంబంధాలు వర్ధిల్లగల సమయం కోసం ఎదురుచూస్తున్నామని, పాకిస్తాన్ ప్రధాని మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ చెప్పారు.

భారతదేశం, తమ పొరుగు రాష్ట్రం వల్ల ఇక్కడి రాయబార కార్యాలయానికి ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాననీ, పాకిస్తాన్, తదితర దేశాలమధ్య స్నేహ, సుహృద్భావాలను సాధించటంలో ఈ కార్యాలయం ప్రత్యేక కృషి చేయగలదనీ, ఇక్కడి పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ నూన్ తెలియజేశారు.

నెహ్రూ - నూన్ సంప్రదింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత ప్రధాని శ్రీ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని శ్రీ నూన్ నేటి ఉదయం గంటన్నర సేపు సంప్రతింపులు సాగించారు. సాయంకాలం నాలుగు గంటకు ఉదయం సంప్రతింపులలో ఉభయులకు మళ్ళీ ఉభయులూ కలుసుకొంటారని అనుకొంటున్నారు.

ప్రధానుల సంయుక్త ప్రకటన ఈ రాత్రికిగానీ, రేపుగానీ వెలువడుతుంది.

ఇరుపక్షాల ఉద్యోగులూ ఉదయం సంప్రతింపులలో ఉభయుల కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.

ప్రధానులు వెళ్ళిపోయిన తర్వాత కూడా కార్యదర్శులు చర్చలు సాగిస్తున్నారు.

శ్రీ నెహ్రూతో మాట్లాడినతర్వాత శ్రీ నూన్ శ్రీ నూన్‌తో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ దర్శనార్థం వెళ్లారు. ఈ పూట అక్కడే భోజనానికి వున్నారు.

ప్రధానమంత్రులమధ్య సమాలోచనలు సంతృప్తికరంగా సాగుతున్నట్లు విషయజ్ఞులు చెప్పారు. ఏ అంశాల పైనయినా ఏకాభిప్రాయం కుదిరినదో లేదో మాత్రం తెలియరావడం లేదు. రేపటితో సమాలోచనలు ముగుస్తాయి. సరిహద్దు సమస్యలు, దౌత్య వ్యాపారాలు పాకిస్తాన్ ఆక్రమించిన ప్రాంతాలు, సరిహద్దులలో సురక్షిత వ్యాపారానికి ఏర్పాట్లు, ముఖ్యమైన సమస్యలు అని తెలుస్తున్నది.

వీటి పైన ప్రధానులమధ్య స్థూలంగా ఏకాభిప్రాయం కుదురుతే, విదేశాల పైన ఉద్యోగుల చర్చలుజరిపి తగిన ఒప్పందాలను రూపొందిస్తారు. ఇప్పటి వరకూ జరుగుతున్న అనేక సంఘటనల దృష్ట్యా ఒప్పందానికి కొలదిగా నిజాయితీతో కూడిన ఆలస్యం జరగవచ్చునని చెప్పుతున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ఎస్టేటు పన్ను (వరదన) బిల్లును, కేంద్ర అప్పు కొలమన్ను (రెండవ సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించి లోక్‌సభకు తిరిగి పంపివేసింది. ఈ రెండుబిల్లులలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చేయు లేదు.

నిరోధ నిర్బంధ చట్టంక్రింద చర్య

జూన్ 30 న 83 మంది నిర్బంధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: వివిధ రాష్ట్రాలలో 1958 జూన్ 30 తేదీకి 88 గురు నిరోధ నిర్బంధ చట్టం క్రింద నిర్బంధంలో వున్నారు.

రాష్ట్రాలవారీగా: పశ్చిమబెంగాల్ 46, బొంబాయి 11, రాజస్థాన్ 10, మధ్యప్రదేశ్ 8, ఢిల్లీ 8, ఆంధ్రప్రదేశ్ 2, అస్సాం 1, మద్రాసు 1, మైసూరు 1.

అస్సాం, బొంబాయి, మైసూర్, ఢిల్లీలనుండి ఒక్కొక్కరి చొప్పున పలువురిని భారతదేశ రక్షణకు విదేశాలతో భారతసంబంధాలకు ప్రమాదం లేకుండా వ్యవహరించకుండా వుంచేందుకు నిర్బంధంలో వున్నారు.

కేరళలో, కాంతిధ్రతిరోధం 78 మందిని నిర్బంధించారు. అందులో పశ్చిమబెంగాల్ 46, బొంబాయి 10, రాజస్థాన్ 10, మధ్యప్రదేశ్ 8, ఆంధ్రప్రదేశ్ 2, మద్రాసు, ఢిల్లీలలో చెరొకటి వున్నారు.

ఢిల్లీలో ఒకవిదేశీయుడు నిర్బంధంలో వున్నాడు. నిరోధ నిర్బంధ చట్టం అమలుబడ్డవారిని నిరుడు 1960 సంవత్సరం వరకు పొడిగించారు.

హైదరాబాదు, సెప్టెంబరు 10: అనంతపురం జిల్లా కృష్ణారెడ్డిపల్లి, చిద్యోదుగ్రామాలలో 40 ఇళ్లు, 91 కొబ్బరిచెట్లు విద్యుద్ఘాతానికి గురవగా చేసేందుకు ప్రభుత్వం రూ. 2,88,800 లు మంజూరు చేసింది.

10 కోట్ల డాలర్లు

విదేశీ ద్రవ్యం చిక్కులను దాటడానికి భారతదేశానికి అప్పు

వాషింగ్టన్, సెప్టెంబరు 9: పశ్చిమ 10 నెలల్లోను మొత్తం 10 కోట్ల డాలర్ల అప్పును భారతదేశానికి కానుకగా ఇవ్వబోతున్నామని, ఈ 10 కోట్ల అప్పుల విషయాలను త్వరలో నే వెల్లడి చేస్తామని, అమెరికా నేడు ఒక ప్రకటన చేసింది.

శ్రీ మెహరీ దేశాయ్‌తో మూడు రోజులుగా జరిపిన సంతకాల ఆధారం అమెరికా ఈ నిర్ణయానికి వచ్చినట్లు, అమెరికా విదేశాంగశాఖ తెలియజేసింది.

ఈ అప్పులతో పాటు, 20 కోట్ల డాలర్ల గోధుమలను అమ్ముడానికి వీలుగా భారతదేశంలో మంతికాలు ఆరంభం చెయ్యడానికి అమెరికా సిద్ధంగా వున్నటుగూడా ఈశాఖవారు ప్రకటించారు.

అమెరికా 1951 లో అమెరికా యిచ్చిన అప్పులను భారతదేశం తీర్చవలసిన సమయం అసన్నమైంది. అయితే, ఈ అప్పులకు 9 ఏండ్ల పాటు వాయిదా ఇవ్వడానికి అమెరికా ఆమోదించింది. దీనిగురించి, భారత ప్రభుత్వంతో మంతికాలు జరిపి, తగిన ఏర్పాట్లు చేసుకొని అధికారాన్ని అమెరికా ప్రభుత్వం, ఢిల్లీలోని తన రాయబార కార్యాలయానికి ఇచ్చింది.

ఈ అప్పు, డబ్బుఇచ్చిన అప్పు కాదు. గోధుమలు ఇచ్చినందువల్ల పెరిగిన అప్పు. ఇది 19 కోట్ల డాలర్ల దాకా పెరిగింది.

ఇప్పుడు అమెరికా ఈ కొత్తఅప్పును ప్రపంచబ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన భారతదేశపు ఋణదాతల సమావేశం నిర్ణయాలను అనుసరించి ఇస్తోంది. ఆ నిర్ణయాలను అనుసరించే బ్రిటన్ ఈమధ్య 11 కోట్ల 20 లక్షల డాలర్ల అప్పును ఇస్తానని ప్రకటించింది.

వాషింగ్టన్‌లో జరిగిన ఆ సభలో యీ రెండుదేశాలేకాక, పశ్చిమజర్మనీ జపాను, కెనడాలుగూడా పాల్గొన్నాయి. ఈ అన్ని దేశాలు కలిసి వచ్చే 10, 11 నెలలలో భారతదేశానికి 88 కోట్ల డాలర్ల అప్పులను సమకూర్చడానికి ఏర్పాట్లు చేసుకున్నాయి.

ఈ 88 కోట్ల డాలర్లను 1959 మార్చిలోగా యీ రాజ్యాలు భారతదేశానికి ఇస్తాయి. అయితే భారత ద్వితీయ పంచవర్ష ప్రణాళిక 1961 కాని పూర్తి కాదు. అందువల్ల మిగిలిన రెండు పంచవర్షాలూ గూడా ఈ ప్రణాళిక సరిగా అమలుజరగాలంటే విదేశాలనుంచి ఇంకా అప్పులు కావాలి. ఈ అప్పులను కూర్చి భారతదేశం ఋణదాతలం తిరిగి వాషింగ్టన్‌లో ఎప్పుడో సమావేశమై ఆలోచనలు చేస్తారని శ్రీ మెహరీ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ సమావేశం త్వరలో జరిగితే అంతమంచిదని కూడా శ్రీ మెహరీ వివరించారు.

ఇప్పుడు తీర్చవలసివున్న భారతదేశం అప్పులకు కానుకగా వాయిదాను ప్రసాదించడంవల్ల, భారతదేశానికి ఈ సంవత్సరం 80 లక్షల డాలర్లు కలిసివస్తాయని, మొత్తం వాయిదాకాలం 9 ఏండ్లలోను 2 కోట్ల 70 లక్షలు కలిసివస్తుందని అమెరికా అధికారులు అంటున్నారు.

ఇప్పుడు ఇస్తున్న 10 కోట్ల డాలర అప్పులకు అమెరికా అభివృద్ధి అప్పుల విధినుంచి ఇస్తామని, 1959 జూన్ 30 లోగా ఈ మొత్తాన్నంతా భారతదేశానికి ముట్టచెప్పడం జరుగుతుందని, అందువల్ల 1959 మార్చి 31 లోగా భారతదేశానికి 7 కోట్ల 50 లక్షల డాలర్లు మాత్రమే ముడుతాయని గూడా వీరు తెలియజేస్తున్నారు.

అదికాక, ఈ డబ్బును అమెరికా ప్రత్యేక పైన కార్యక్రమాలకు మాత్రమే ఇస్తుంది. ఆ డబ్బు ఇచ్చేముందు, ఆ కార్యక్రమాలను గూర్చి అమెరికాలో మంతికాలు జరపాలి. ఆ కార్యక్రమాలు అమెరికా ఆమోదానికి రావాలి. అట్లా వస్తేనే డబ్బు ఇస్తుంది.

1959 మార్చి 31 1961 మార్చి 31 ల మధ్య ప్రణాళిక కార్యక్రమాలను నిర్వహించడానికి భారతదేశానికి 65 కోట్ల డాలర్ల విదేశీ ద్రవ్యం కావాలి. 1961 మార్చి 31 ఆనంతరంనుంచి మూడో ప్రణాళిక ప్రారంభం అవుతుంది. అయితే దానికి ఎంతగా విదేశాలనుంచి అప్పులు కావలసి వస్తాయో తెలియదు. అయితే, ఈ మూడో ప్రణాళికలో

(8 వ పుట చూడుడు)

భారత పాకిస్తాన్ల మధ్య ఖైదీల మార్పిడి

తూర్పు పాకిస్తాన్ సరిహద్దున మూడుచోట్ల జరిగిన వైనం

ఢాక్కా, సెప్టెంబరు 9: భారత పాకిస్తాన్ దేశాల సరిహద్దులలో ఇటీవల జరిగిన సంఘటనల సందర్భంలో ఉభయదేశాలూ పట్టుకొన్న ఖైదీలను నేడు పరస్పరం మార్చుకోవటం జరిగింది.

ఈ వార్త ప్రాంతీయమయినకి అందిన సమాచారాన్నిబట్టి భారతదేశం 28 మందిని పాకిస్తానుకు అప్పగించగా, పాకిస్తాను 18 మందిని భారతదేశానికి అప్పగించింది.

గతమాసం కరాచీలో ఉభయదేశాల మధ్య కార్యదర్శుల స్థాయిలో జరిగిన ఒప్పందాన్ననుసరించి ఈ మార్పిడి జరిగింది.

సరిహద్దు సమస్యలనుగురించి ఉభయదేశాల ప్రధానులు నేడు ఢిల్లీలో సంప్రతింపులు ప్రారంభించేదశకు ఈ మార్పిడి జరగవలసింది కాని, ఎందువల్లనో పాకిస్తాన్ అధికారులు కొంచెం ఆలస్యం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ముందు జరగవలసిన ఈ మార్పిడి 8 గంటల తర్వాత జరిగింది.

తూర్పు పాకిస్తాన్ - త్రిపుర సరిహద్దున అగర్తాలాదగ్గర పాకిస్తాని అధికారులు రీనరు భారతీయులను అప్పగించగా, భారత అధికారులు 11 మంది పాకిస్తానీలను అప్పగించారు.

తూర్పు పాకిస్తాన్ - పశ్చిమబెంగాల్ సరిహద్దున దర్శనాబద్ద పాకిస్తాని అధికారులు 8 మంది భారతీయులను అప్పగించగా, భారత అధికారులు 12 మంది పాకిస్తానీలను అప్పగించారు.

తూర్పు పాకిస్తానోని సిల్హెట్ అస్సాం సరిహద్దున కూడా ఈ మార్పిడి జరిగింది కాని, అదిఎక్కడ జరిగిందో, ఎంతమందిని మార్చుకోవటమయిందో ఇంకా తెలియదు.

న్యూఢిల్లీలో భారత పాకిస్తాన్ ప్రధానుల మధ్య నేటి మధ్యాహ్నం ప్రారంభమయిన సరిహద్దు కార్యసంప్రతింపులు రెండు గంటలన్నర పైచిలుకు సేపు జరిగాయి. మొదట వారిద్దరే మార్చుని మాట్లాడుకోవటం మొదలుపెట్టారు గాని; దరిమిలాను ఉభయుల సలహాదారులూ లోపలికి పిలవబడ్డారు.

ప్రధానులు మళ్ళీ రేపుమధ్యాహ్నం 11 గంటలకు సంప్రతింపులు కొనసాగిస్తారని నేటి సంప్రతింపుల అనంతరం ప్రకటించబడింది.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ ఈ మధ్యాహ్నం 1.30 ప్రాంతాల రాజఘాట్ సమాధి వద్ద గాంధీ సమాధివద్ద పుష్పగుచ్ఛం

(8 వ పేజీ చూడుడు)

లెబనాన్: అమెరికా సేనలు ఇప్పట్లో తొలగవు

అవకాశాలు లేవని డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 9: "లెబనాన్‌లో పరిస్థితి కొంత మెరుగవుతున్నట్లే కన్పిస్తున్నది; అయినా అమెరికన్ సేనలను పూర్తిగా ఉపసంహరించడానికి తగిన అవకాశాలు ఏర్పడలేదనే నా భావం" అని అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ ఇవాళ పత్రికావిలేఖరుల సమావేశంలో చెప్పారు.

"పశ్చిమాసియాలో శాంతిని కాపాడేందుకు లెబనాన్ ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి లెబనాన్‌లో అమెరికన్ సేనలు అక్కడికి వెళ్ళాయి. అక్కడి ప్రస్తుత పరిస్థితివల్ల అమెరికన్ సేనలను కొంతమేరకు తగ్గించవచ్చు కాని పూర్తిగా ఉపసంహరించడానికి వీలు లేదు. అటా పూర్తిగా ఉపసంహరించే పక్షాన్నాహాలను గురించి, ఇప్పుడప్పుడే ప్రకటించడం పడదు" అని శ్రీ డల్లెస్ వివరించారు.

రాలు తెలుపలేదు.

లెబనాన్‌కు డా. బంచ్ ప్రయాణం

జెనీవా, సెప్టెంబరు 9: విశ్వరాజ్య సమితిలో రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా పనిచేస్తున్న డా॥ రాల్ఫ్ బంచ్, సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్ వద్దనుంచి పిలుపురావడంవల్ల, తీవ్రతతీవ్రంగా ఇవాళ బీరూతం లో లెబనాన్ వెళ్ళారు. ఉత్తర యూరప్‌లో ఈయన తలపెట్టిన పర్యటన కార్యక్రమం ప్రస్తుతానికి వాయిదా పడింది.

సిరియాలో సమితి పరిశీలకులు

నాసర్ సమ్మతి

బాగ్దాద్, సెప్టెంబరు 9: సంయుక్త అరబ్ రిపబ్లిక్ వల్ల జోర్డాన్‌కేదో ముప్పు ఉన్నట్లు జోర్డాన్ రాజు హుస్సేన్ చెబుతున్నందున, ఆందోళనకు నిజమో కనిపెట్టేందుకు, సిరియాలోకి సమితి పరిశీలకులను రానివ్వడానికి అధ్యక్షుడు నాసర్ ఒప్పుకున్నారు; అయితే ఈజిప్టులోకి మాత్రం సమితి పరిశీలకులను ప్రవేశించనివ్వేది లేదని ఆయన చెప్పారు.

ఈ రాత్రి బాగ్దాద్ రేడియో ఈ సంగతి వెల్లడించింది.

ఈజిప్టుకు, జోర్డాన్‌కు ఉమ్మడి సరిహద్దులేమీ లేనందువల్ల, సమితి పరిశీలకులు ఈజిప్టులోకి ప్రవేశించడానికి తాను ఒప్పుకోనని శ్రీ నాసర్ చెప్పారట. జోర్డాన్ కూడా సమ్మతించినట్లయితే, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఉత్తర ప్రాంతంలో—సిరియాలో—సమితి ప్రతినిధి ప్రవేశించడం జరుగుతుంది.

ఇంతకుమించి, పశ్చిమాసియాలో పరిస్థితులగురించి బాగ్దాద్ రేడియో యేమీ

అనంతపురంలో వైద్యకళాశాలకోసం సంకల్పం

అనంతపురం, సెప్టెంబర్ 9: ఈపట్టణంలో వైద్యకళాశాలను నెలకొల్పేందుకుగాను, కార్యాచరణ పథకాన్ని ఏర్పాటుకానికి ఇటీవల హాయిబాబా హాయ్యర్ సెకండరీ పాఠశాలలో పట్టణాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన ప్రముఖుల సమావేశం జరిగింది. శాసన సభ్యుడు శ్రీ కె. వి. వేమారెడ్డి అధ్యక్షత వహించారు:

రాయలసీమ విద్యార్థులకు వైద్య విద్యాభ్యాసము కనుక ఎక్కువ అవకాశాలు కలిగించేందుకు ప్రైవేటు మేనేజ్‌మెంటు క్రింద, కాకినాడలో వలె ఇక్కడ కూడా వైద్య కళాశాలను స్థాపించుట అవసరమనీ ఈపనిని త్వరలో సాధించు ప్రయత్నము చేయుటకొకసంఘాన్ని నియమించాలనీ కళాశాలకు కావలసిన సహాయాన్ని ప్రజలనుండీ, ప్రభుత్వం నుంచీ, విశ్వకళా పరిషత్తుల నుంచీ పొందాలనీ సమావేశం తీర్మానించింది.

ఈసందర్భంలో దిగువ సభ్యులతో ఒక సంఘం ఎన్నికైంది. కార్యదర్శులు బి. జాంగన్న (అధ్యక్షుడు) మేడా సుబ్బయ్యశెట్టి; కె. వి. వేమారెడ్డి; ఎ. చిదంబర రెడ్డి (ఉపాధ్యక్షులు) యస్. యాగంటి; యస్. ఆదినారాయణ రావు (కార్యదర్శులు) జి. పుల్లన్న (కోశాధికారి) పురపాలక సంఘాల అధ్యక్షులు కేంద్ర రాష్ట్ర శాసనసభ్యులు అధికారిత్వ సభ్యులుగా పనిచేస్తారు.

ఈపట్టణంలో వైద్యకళాశాలను నెలకొల్పాలని 1947 లోనే కీ॥ శే॥ కట్టమంచి రామలింగారెడ్డి మాచించారని ఇందుకు ప్రజలు, ప్రభుత్వం సహాయం చెయ్యాలని పలువురు పెద్దలు ప్రసంగించారు. (స్వ. వి.)

గోవధ నిషేధం

వ్యతిరేకినికానని శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 9: దేశంయొక్క ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా, గోవధను నిషేధించటం అవసరమైతే, తానందుకు వ్యతిరేకిందనని, ఒక శాసన సభ్యురాలు చేసినవిజ్ఞప్తికి సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది.

దేశంయొక్క పశు సంపద తుడిచిపెడుతుండాను, పాలఉత్పత్తి తగిపోకుండా ఉండాలంటే గోవులు, గేదెలవధను నిషేధించటం అవసరమని, శాసన సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ముఖ్యమంత్రికి సూచించారు.

కలకత్తాలో 174 మంది విద్యార్థుల అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 9: నగరంలోని కళాశాల విద్యార్థులు, జీతం పెంచినందుకు నిరసన తెలుపుతూ, రెండు రోజులుగా కొనసాగిస్తున్న ఆందోళనలో, యివాళ ఎస్ప్లనేడ్‌లోని రాజభవనం చుట్టుపక్కల 174 మంది విద్యార్థులను, పోలీసులు అరెస్టుచేశారు.

క్రిందటి రాత్రి అరెస్టు అయిన తమ సహాధ్యాయులను విడుదల చేయాలని కోరుతూ వీరు నినాదాలు చేశారు.

నేటి రాత్రి 10 గంటలు దాటిన తరువాత, వీధులోనుంచి వెళ్ళిపోవలసినదిగా హెచ్చరించి నప్పటికీ, విద్యార్థులు అక్కడ నుంచి కదలకపోవటంవల్ల పోలీసులు వీరిని అరెస్టుచేశారు.

జీతం హెచ్చించినందుకు, ఈ సమస్యను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించనందుకు నిరసన సూచకంగా, యీవారి పక్షాన అనేక కళాశాలల విద్యార్థులు తరగతుల నుంచి బయటకు వచ్చివేశారు.

తరువాత వెయ్యిమంది పైచిలుకు విద్యార్థులు, ఊరేగింపు జరుపుకొంటూ ఎస్ప్లనేడ్ వద్దకు వెళ్ళారు. దీనికి ఆనుకొని ఉన్న డల్‌హౌసీస్క్వేర్ ప్రాంతంలో 144 వ సెక్షన్‌ను విధించి ఉన్నందువల్ల పోలీసులు, వీరిని పైకి పాగిపోకుండా అక్కడే ఆటకాయించారు. దీనిపై

(8 వ పేజీ చూడుడు)

పరులేయని మొరలించిన నరవర యప్పయనుం తన పనంబున కగుదా
నొరులకు నవి సేయుటకి పరాయణము పరమదర్శ పతముల శెల్లన్.

ఆంధ్రపత్రికలో మహాభారత ప్రచురణ

16-9-58 వ తేదీ, వినాయక చవితి నాటి నుంచీ ప్రారంభం.....
రచన...శ్రీ.పి.గణపతి శాస్త్రి

వ్యాస మహాభారతం భారతీయ సంస్కృతి కొక పెన్నిధి. మన కవిత్రయంవారి ఆర్ష వాణిలో ఆంధ్ర మహాభారతం అజరామరమై తెలుగువారి జాతీయత కొక వెలుగు దివ్వెలా నిలిచింది. ఈ సంస్కృతాంధ్ర భారతాలలో ఉన్న విశేషాలతోను, విచిత్ర ఘట్టాలతోను ఆదిపర్వం మొదలుకొని 18 పర్వాలు, సమగ్రంగా వ్యావహారిక భాషలో ఆంధ్ర మహాజనుల కందీయవలెనని మా సంకల్పం.



✱ ఆభరణం కలగకుండా కాపీలకోసం నేడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోండి!!

బ్రిటన్‌కు దూర రకం రాకెట్టు

అమెరికానుండి బట్వాడా

లండన్, సెప్టెంబరు 9: అమెరికా వారి దూర రకం రాకెట్టును బ్రిటన్‌కు చేర్చారు. ఇది 65 అడుగుల పొడుగూ వున్న అణ్వస్త్రం. దీన్ని బ్రిటిష్ విమాన బలం వారికి ఇస్తారు.

విద్యాదర్శిని

చదువుకొనే పిల్లల్ని ప్రతివారిపద్ద ఉండదగినది. ఖరీదు. వి. పి. పోస్టు ఖర్చులతో సహా రు. 5/- దొరుకుచోట:

మూర్తి & వినాయకం,

పీటర్సన్‌రోడ్డు, మద్రాసు-14.

స్కూల్ కాలెజ్ కోర్సు, మద్రాసు.

దావా నెం. 3592/1958.

వాది: ఆర్. కె. పార్థసారథి నాయుడు.

ప్రతివాది: గోపుర వెంకట సుబ్బయ్య నాయుడు.

ప్రతివాది పదనుండి రు. 715.81, దావా ఖర్చులతో సహా రాబట్టుకొనుటకుగాను చేయబడిన పై దావా 19-9-1958 లేదీ ఉ॥ 10.45 గంటలకు తుది నిర్ణయమునకు వాయిదా వేయబడియున్నది.

వి. జానకిరామన్, వాది తరపు అడ్వకేట్

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫేర్సు

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫేర్సు యందు లేబొరేటరీ అసిస్టెంట్లు కావలెను; ఉద్యోగములు ప్రస్తుతం శాశ్వతికి మైనవి. అయితే అట్లా గేవుండేవొవుటకు అవకాశముగలదు. జీతం రు. 60-5/2-75-8-105 తో మూలు సెంట్రల్ గవర్నమెంటు రేట్లలో అలవెన్సులు.

విద్యా యోగ్యతలు:

ఫిజిక్సు, కెమిస్ట్రీ, లెక్కలతో యింటర్ మీడియట్, లేదా యిరు వర్కుషాపు, లేబొరేటరీ లేక ఫొటోగ్రఫీ యందు అనుభవముగలవారికి ప్రాధాన్యత యివ్వబడును. వయస్సు 25 సంవత్సరములకు లోపుగా నుండవలెను. పాకిస్తాన్ నుండివచ్చిన శరణార్థులకు 28 సంవత్సరములవరకు, షెడ్యూలు కులములకు, జాతులకు చెందినవారికి 30 సంవత్సరములవరకు సడలింపబడును.

అభ్యర్థులు యింటర్వ్యూకు న్యూఢిల్లీకి తమ స్వంత ఖర్చులతో రావలసియుండును. ఉద్యోగములు ఒక సివిల్ సర్టిఫికెట్‌నుండిపొందిన తమ ఆరోగ్యమునుగూర్చిన సర్టిఫికేటును దాఖలు చేయుట పై ఆధారపడియుండును. ఇతర యోగ్యతాంశములన్నిగల తగిన షెడ్యూల్డు కులములకు/జాతులకు చెందిన అభ్యర్థులను ఎన్నుకొనబడును.

దీనిచే తెలిపిన ఫారంలో దరఖాస్తులు, అండర్ సెక్రటరీ, (అడ్మిన్ స్ట్రేషన్) మినిస్ట్రీ ఆఫ్ హోం అఫేర్సు, గవర్నమెంటు ఆఫ్ యిండియా, న్యూఢిల్లీ వారికి 6-10-1958 లేదీలోగా చేరునట్లు పంపవలెను. ఈ లేదికి తర్వాతి చేరిన దరఖాస్తులు ఆలోచనకు తీసుకొనబడవు. దరఖాస్తులను పంపుకవలసిన "Application for Post of Laboratory Assistant" అని విడి అక్షరములలో వ్రాయవలెను. అట్లు వ్రాయబడని కవర్లు, పూర్తి వివరాలు లేని దరఖాస్తులు ఖండితముగా నిరాకరింపబడును.

దరఖాస్తు ఫారం

1. పూర్తి పేరు: (విడి అక్షరములలో (2) పూర్తి అడ్రెసు (విడి అక్షరములలో) (3) వయస్సు, పుట్టిన తేది. (4) విద్యా వివరాలు (I) మెట్రిక్యులేషన్‌నుండి ఉత్తీర్ణతపొందిన పరీక్షలు. (II) అభ్యర్థి చదివిన స్కూలు/కాలేజి/యూనివర్సిటీ. (III) ఉత్తీర్ణత పొందిన సంవత్సరం. (IV) పొందిన క్లాసు లేక డివిజన్. (V) తీసుకొన్న సబ్జెక్టులు. 5. అనుభవము. 6. మీరు కొందరికులైనట్లో మీ రిజిస్ట్రేషన్ నెంబరు తెలుపండి. 7. మీరు షెడ్యూల్డు కులములకు/జాతులకు చెందినయెడల ఆ కులాన్ని జాతిని తెలుపండి. 8. సంతకం.

DA. 617 (8).

ఉత్తరప్రదేశ్ సంఘటనలపై లోక్‌సభలో తర్జన భర్జన

సభాపతిచే విరామ తీర్మానాల త్రోసివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: సాయుధ పోలీసుల సహాయంతో 14 మంది సభ్యులను సభాపతి బలవంతంగా బయటికి గెంటించడంతో నిన్న ఉత్తర ప్రదేశ్ శాసనసభలో చెలరేగిన గల్లంతు విషయమై ఇవాళ లోక్‌సభలో కొంతి గొడవ జరిగింది. కమ్యూనిస్టు ప్రజా సోషలిస్టు, సోషలిస్టుపార్టీల సభ్యులు కొందరు స్వతంత్రులు, ఉత్తర ప్రదేశ్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం భగ్నమైందని, ముందు ఆ విషయం చర్చించాలంటూ ప్రతిపాదించదలచిన తీర్మానాలను సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ త్రోసివేశారు.

ఈ తీర్మానాల ప్రతిపాదన విషయం దర్పకురాగానే, సభలో ఆవేశాలు పెరిగాయి. సభాపతి, దేశీయాంగమంత్రి మాటాడుతుండగా, ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌వారు పదే పదే అడ్డుతగిలారు. శ్రీ ఎస్. సి. బరూచా (బొంబాయి స్వతంత్ర) ఉత్తర ప్రదేశ్ శాసనసభలో కొంతమంది సభ్యుల్ని, పోలీసులు కాళ్లతో తన్ని బయటకు గెంటారు అని అన్నారు.

సభాపతి విరామ తీర్మానాలను చదవకనే కాంగ్రెసు సభ్యులు ప్రతిపక్షాలను అవహేళనచేస్తు కేకలు వేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆరాష్ట్రంలో రాజ్యాంగము పార్లమెంటరీ ప్రజాస్వామ్యము సర్వంగా పనిచేసేట్లు చేయలేక పోయిందని ఈ విరామ తీర్మానాల సారాంశం.

ఉత్తరప్రదేశ్ శాసనసభనుంచి కొందరు సభ్యుల్ని పోయుధ పోలీసులతో బయటకు గెంటించడం సబబేనా? ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు తగునా? అని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే అడిగారు.

సభాపతి, సభా వాయకుడితో సంప్రదించి పార్లమెంటరీ సంస్థలకు ఇటువంటి అవతారాలు సంభవించకుండా వాటిని సంరక్షించేందుకు తగిన దర్పలు తీసుకోవాలని ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ అశోక్ మెహతా కోరారు.

అశోక మెహతావలెనే తాను బాధపడుతున్నానని, నిన్న ఉత్తర ప్రదేశ్ శాసనసభలో జరిగిన విచారకరసంఘటన ప్రజాస్వామ్య ధర్మానికి విరుద్ధములైనదని, దేశీయాంగ మంత్రి శ్రీ పంత్ అన్నారు. సభాపతి నిర్ణయాన్ని - అది న్యాయమైనా అన్యాయమైనా సరే సభ్యులందరూ మారు మాటాడకుండా ఆమోదించినప్పుడే శాసనసభ సక్రమంగా పనిచేయడానికి వీలౌతుంది. ఈ సంగతి అంతా గుర్తించాలి. అని శ్రీ పంత్ హెచ్చరించారు. ఉత్తర ప్రదేశ్ శాసనసభాపతి చాలా ఓరిమి గలవాడు, తెనివిగలవాడు, నిష్పక్షపాతి అంటూ, సందర్భాలనుబట్టి ఆయన తీసుకొన్న దర్పను పంత్ సమర్థించారు. ప్రతిపక్షాల విరామ తీర్మానాలను ఆయన ప్రతిఘటించారు.

ప్రజాస్వామ్యం సవ్యంగా పనిచేయాలంటే హేతు విహితమైన వాదోపవాదాలు, కొంతి నిగ్రహం, ఎదుటివారి అభిప్రాయమేమిటో తెల్సుకోవాలన్న ఆపేక్ష ఉండాలని అంటూ శ్రీ పంత్ ఇంకా ఇలా వివరించారు:

ప్రజాస్వామ్యమనే దీని రెండు ముఖ్యమైన పాదపాలద్వారా పనిచేస్తుంది. ఇందులో ఒకటి శాసనసభ; రెండవది. శాసనాలను పాటించడం ఈ రెండు సవ్యంగా పొగిలప్పుడే ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేస్తుంది. కలసికట్టుగా శాసనాలను ఉల్లంఘిస్తే, ప్రజాస్వామ్యానికి చెడుపు కలుగుతుంది; మామూలు ధర్మాలకు కూడా విరుద్ధంగా ఉంటే టు శాసనసభ నిర్వహించినా ప్రజాస్వామ్యం భగ్నం కావచ్చు, కాబట్టి శాసనసభ మామూలుగా పొగేట్లు చేయడం ప్రభుత్వ కర్తవ్యం. శాసనసభ సక్రమంగా పనిచేయడమన్నది. సభాపతిపట సభ్యులకు ఉండే గౌరవాదరాలనుబట్టి ఉంటుంది. తనకు సమ్మతమైనా కాకపోయినా, ప్రతి ఒక సభ్యుడూ సభాపతి నిర్ణయాన్ని విధిగా అంగీకరించాలి (కాంగ్రెసు సభ్యుల ప్రశంసలు.)

"సభాపతి ఎల్లప్పుడూ సముచితమైన నిర్ణయాలే ఇస్తాడని నేనడం లేదు. సభాపతి నిర్ణయం తప్పుడు నిర్ణయమైనా సరే-శాసనసభలో మటుకు అది శాసనమే. గాబట్టి నా ప్రజాస్వామ్యం సిద్ధాంత ప్రకారం, ఆ నిర్ణయాన్ని అంగీకరించితీరాలి."

ఉత్తర ప్రదేశ్ శాసనసభలో నిన్నటి సంఘటనల విషయం ప్రస్తావించి "సభలో మాటాడుతున్న ఒక సభ్యుణ్ణి కూర్చోవలసిందని సభాపతి కోరాడు. ఆ సభ్యుడు వినిపించుకోలేదు. పదే పదే సభాపతి చెప్పినా ఆయన లెక్కచేయ లేదు. సభ నుండి వెళ్లి పొమ్మని సభాపతి ఆదేశించగా ఆ సభ్యుడు ఎదురుతిరిగాడు. సారంట్‌ను పిలువనంపినా, సభలో నుంచి వెళ్ళి పోవడానికి నిరాకరించాడు. ఈ పరిస్థితులలో సభాపతి ఏం చేయాలి? సభను పూర్తిగా అపనైనా ఆపాలి లేదా ఒక సభ్యుడి దయాదాక్షిణ్యం పైనైనా సభను నడపాలి: సభా హక్కులను కాపాడే బాధ్యత సభాపతిది. కాబట్టి ఆ హక్కులను ఆయన కాపాడవలసి వచ్చింది,"

రాజ్యాంగం భగ్నం కాలేదు

ఉత్తర ప్రదేశ్ శాసన సభాపతి దర్యతూలంగా అక్కడ రాజ్యాంగం గాని, ప్రజాస్వామ్య ధర్మంగాని, ఏమీ భగ్నం కాలేదని సభాపతి అయ్యంగార్ అన్నారు: పరిస్థితులను బట్టి ఆయన తీసుకొన్న దర్య చాలా సముచితమైనదేనని అయ్యంగార్ సమర్థించారు. పై చెప్పు, "తన నిర్ణయాన్ని తృణీకరించి, సభా వ్యవహారాలకు అడ్డు తగులుతున్నవారిని, ఇతరుల సహాయంతో సభాపతి బయటికి పంపించి ఉండకపోతే, అక్కడ నిజంగా ప్రజాస్వామ్యం భగ్నమై పోయిందని నేను అనేవాణ్ణే" అని కూడా శ్రీ అయ్యంగార్ అన్నారు.

"కేంద్రప్రభుత్వం చేయలేకపోయింది ఏమిటో చెప్పవలసిందిగా, ప్రతిపక్షాల వాయకులను సభాపతి కోరారు.

కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ డాంగే మాట్లాడుతూ, "శాసనసభలో సభ్యులు తమ ధర్మాన్ని తాము నిర్వర్తిస్తున్నప్పుడు, ఇల్లాంటి "దాడులు" పనికి రాకుండా వారికి రక్షణ హక్కు ఏమైనా ఉందా, లేదా అన్నదే ప్రశ్న. పోయుధపోలీసులను పిలవనంపి శాసనసభనుంచి సభ్యుల్ని బయటకు గెంటించడం రాజ్యాంగరీత్యా సబబైనా పనియేనా? ప్రజాస్వామ్య పరంపరాలకు తగునా? అని నేను అడుగుతున్నాను."

సభాపతి అయ్యంగార్ సమాధానమిస్తూ "శాసనసభలో వచ్చే ప్రతి విషయాన్ని చివరకు పరిష్కరించాల్సింది సభాపతే. సభాపతి నిర్ణయాన్ని ఒక సభ్యుడు తృణీకరిస్తే, సార్జంట్ చేత ఆ సభ్యుణ్ని బయటకు పంపించడం పాధ్యం కాదని తేలితే, సభాపతి అప్పుడు చేయాల్సింది మరి?" అని ఎదురు ప్రశ్నించారు.

"దేశంలో తీవ్రంగా ఉన్న ఆహార పరిస్థితి తత్ఫలితంగా చెలరేగుతున్న అల్లర్లను, అన్ని పార్టీల సమావేశం జరిపి పరిష్కరించాలని సభా వాయకుడు సంకల్పించారు. ఇదేపద్ధతి ఉత్తర ప్రదేశ్‌లోకూడా అనుసరించదగ్గది. ఇట్లా చేయడానికి బదులు పోయుధ పోలీసుల్ని ప్రయోగిస్తారు. ఇదంతా చూస్తే, అయుధాలంటే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి మోజు జాస్తిగా ఉన్నట్లనిపిస్తోంది. సమ్మెచేసే కార్మికులపై పోయుధ పోలీసుల్ని ప్రయోగిస్తున్నారు. ఇప్పుడు శాసనసభ్యులపైకి కూడా పోయుధపోలీసుల్ని పంపుతున్నారు. ఇది ఇక ఎందాకా వెడుతుందో ఎక్కడ ఆంతం అవుతుందో తెలియదు. సభాపతుల సమావేశం బహుశః ఈ విషయం చర్చకువచ్చి ఉండకపోవచ్చు" (నవ్వు) అని శ్రీ డాంగే అన్నారు.

కాంగ్రెసు సభ్యుల కేకల గొడవలో శ్రీ డాంగే, నిన్న ఉత్తరప్రదేశ్ శాసనసభ సంఘటనలపై గోపాలక్ దగ్గరనుంచివచ్చిన టెలిగ్రాం చదివారు. అది సభలో పరిగా వినిపించలేదు.

ఉత్తరప్రదేశ్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దాదాపు స్థంభించి పోయిందని, శాసనసభ సభ్యులనేకుల్ని అరుసు చేశారని, 576 క్లాజులకల ముఖ్యమైన బిల్లు ఒకటి 75 నిముషాలలో చట్టం అయిందని గోపాలక్ ఈ టెలిగ్రాంలో తెలిపారు.

సభాపతి ఈ పరిస్థితి అంతా గమనించాలని, శాసనసభలోనుంచి సభ్యుల్ని పంపివేయడానికి ఉత్తరప్రదేశ్ అధికారులు పోయుధ పోలీసుల్ని పిలువనంపితే, ఇక అనుసరించదగిన ప్రజాస్వామ్య విధానమేమిటో చెప్పాలని శ్రీ డాంగే కోరారు.

అశోక్ మెహతా సూచన

ప్రజాసోషలిస్టుపార్టీ తరపున శ్రీ అశోక్ మెహతా మాట్లాడుతూ, "ఉత్తరప్రదేశ్ శాసనసభలో సంఘటనలను గురించి, ఈ సభలో వారలే నే ప్రతి ఒక్కరు చాలా బాధపడి ఉంటారని నమ్ముతున్నాను" అన్నారు.

(అటువంటి బాధేమీ "లేదు" అని కాంగ్రెసు సభ్యులు కేకలువేయగా "సిగ్గు" "సిగ్గు" అంటూ ప్రతిపక్షాల వారు అరచారు.)

శ్రీ అయ్యంగారు: ఈ సభలో అన్నిపక్షాలవారు బాధపడవలసిన విషయమే

ఇక్కడ సభ్యులుగా ఉన్నవారైనా, పార్లమెంటు రాష్ట్ర శాసన సభలకు నకలుగా తయారుకోకుండా చూడగలరని ఆశిస్తున్నానని మెహతా అన్నారు.

శ్రీ అయ్యంగార్: అంతా సభ్యుల చేతుల్లోనే వుంది.

శ్రీ మెహతా ఇంకా యిట్లా అన్నారు:

"నిన్న ఉత్తరప్రదేశ్ శాసనసభలో జరిగినట్లుగా, పార్లమెంటరీ సంస్థలకు ప్రమాదాలు కలుగకుండా చూడాలి. అటువంటి పరిస్థితులు ఏర్పడేందుకు పార్లమెంటు తోడ్పడాలి. నిన్న అక్కడ జరిగిన సంఘటనలకు, యీ సభలో అంతగాకపోయినా కనీసం ప్రతిపక్షాల సభ్యులైనా తీవ్రంగా కలతచెందారు. ఇదేదో పరిశీలించదలచిన విషయమేనని భావించారు. దురదృష్టవశాత్తు సభానాయకుడు, ఇప్పుడు సభలో లేరు. ఇంకోమారం లేవందున, యీ విషయాన్ని విరామ తీర్మానం రూపంలో సభాపతి దృష్టికి తెచ్చాం".

సభాపతిని ఉద్దేశించి ఆయన ఇట్లా అన్నారు: "మనమందరమూ మీ గదిలో సమావేశమవుదాం. సభా నాయకుడు చెప్పే సలహా ఏమిటో విందాం. పార్లమెంటరీ సంస్థలకు ఇట్లా వచ్చిపడే అవాంతరాలను, పార్టీ దృక్పథంతో గాకుండా, ఆ సంస్థలను సంరక్షించే దృష్టితో పరిశీలించేట్లుగా, సభలో ఈ విషయాన్ని ఎట్లా చర్చించుకోవాలో తేల్చుకుందాం".

విరామ తీర్మానాలపై తమ నిర్ణయాన్ని ఇప్పుడే ఇవ్వవద్దని, ప్రతిపక్షాలవారు తమ వాదాన్ని వెల్లడించేందుకు వ్యవధి ఇవ్వాలని, ఇంకా ముఖ్యమైన విషయాన్ని "మన అలవాటు ప్రకారం" తేలికగా త్రోసివేయకుండా, సభానాయకుణ్ణికూడా సంప్రదించాల్సి వుంటుందని శ్రీ మెహతా అన్నారు.

పార్లమెంటు సభ్యులకు వైద్యం

ఆరోగ్యమంత్రి పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: పార్లమెంటు సభ్యులకు వైద్యసహాయం సమకూర్చేందుకు ఒకపథకం తయారుచేయబడినట్లు ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు.

ఈ పథకంలో చెరివాళ్లుకాద్దిగా విరాళాన్ని ఇచ్చుకుంటూ వుండాలి. అయితే మంత్రులు అయినవాళ్ళు ఇస్తున్నంత ఇవ్వనక్కరలేదు. కాని మంత్రులయిన వారికి సమకూర్చ బడుతున్నన్ని వైద్య సౌకర్యాలు ఈ సభ్యులకు గూడా సమకూర్చ బడుతాయి.

"ఇంతవరకు ఈ పథకంలో చేరడానికి 100 మంది సభ్యులు ముందుకు వచ్చినట్లు శ్రీ కర్మార్కర్ వెలడిచేశారు. అయితే ఇందుకు కావలసిన డబ్బును ఇవ్వడమే, అమలు పరచడమే, ఏళాభపని అన్న విషయం ఇంకా తెగలేదని, ఈ పనికి ఆరోగ్యశాఖ పూనుకోవాలో, ఆర్థికశాఖ పూనుకోవాలో, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ పూనుకోవాలో, ఇంకా తేలవలసి వున్నదని ఆయన చెప్పారు.

ఈ పథకం అమలుజరిగేట్లు తాను తప్పకుండా చూస్తానని సభాపతి శ్రీ అయ్యంగారు అన్నారు.

పంత్ 71వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు, 10: విదేశీయాంగ మంత్రి శ్రీ పంత్ నేడు 71వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఉద్యోగులు, బడిపిలలు, అనేకమంది మిత్రులు శ్రీ పంత్ ఇంటికి వచ్చి తమ శుభాకాంక్షలు తెలిపారు.

వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, వివిధ ప్రాంతాలలోని ప్రముఖులు సందేశాలు పంపారు.

ఉదయం అంతా అనేకమంది ప్రజలు వచ్చారు. వీరిలో సుమారు 5000 బంట్రోతులు కూడా ఉన్నారు.

సమితి అధ్యక్షతకు సూడాన్ మంత్రి పోటి

ఆరబ్ లీగ్ ఏకగ్రీవ నిర్ణయం: సమితి వర్గాల్లో సంచలనం

సమితి కార్యాలయం (న్యూయార్క్), సెప్టెంబరు 9: సమితి సర్వసభ్య సమావేశ అధ్యక్ష పదవికి సూడాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ మెజూబ్‌ను సమర్థించాలని కైరోలో జరిగిన అరబ్ లీగ్ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ నిర్ణయంవల్ల సమితి కార్యాలయంలో తీవ్ర సంచలనం బయలుదేరింది.

ఈపదవికి లెబనాన్ విదేశాంగమంత్రి డాక్టర్ మాలిక్‌ను నిలబెట్టాలని కొంతకాలంగా ఆలోచనలో ఉంది. క్రిందటిసంవత్సరం ఈ పోటీ నుండి శ్రీ మాలిక్ విరమించుకొని, న్యూజిలాండ్ ప్రతినిధి సర్ లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు అవకాశం ఇచ్చారు. 1958 లో జరిగే ఎన్నికకు మాలిక్ పోటీపడతారని అప్పుడు కొన్నిరాజ్యాలు మాటఇచ్చాయి.

కాని ఇప్పుడు అరబ్ లీగ్ రాజ్యాలు చేసిన నిర్ణయంవల్ల పరిస్థితి అంతా పూర్తిగా మారిపోయేటట్టుంది. అయితే డాక్టర్ మాలిక్ సమితి అధ్యక్షపదవికి పోటీచేస్తారని ఇక్కడి లెబనాన్ ప్రభుత్వ కార్యాలయప్రతినిధి డాక్టర్ కరీం అజ్ హిల్ ప్రకటించారు. అరబ్ లీగ్ సమావేశంలో సూడాన్ విదేశాంగ మంత్రి శ్రీ మెజూబ్‌ను లెబనాన్ ప్రతినిధివర్గం సమర్థించలేదనీ, ఇందువల్ల అది ఏకగ్రీవ నిర్ణయం కాదనీ అన్నారు. పైగా డాక్టర్ మాలిక్ కాగే అవకాశాలు పూర్తిగా ఉన్నాయనీ, ఈ ఎన్నికకు అవసరమైన కనీస మెజారిటే కన్నా అధికరాజ్యాలే ప్రాతిపూర్వకంగా మాలిక్‌ను సమర్థిస్తామని తెలియజేశాయనీ అన్నారు.

మహమ్మద్ మెజూబ్‌ను సమర్థించాలని అరబ్ లీగ్ నిర్ణయించడంవల్ల, ఈ సమయంలో తీసుకోవలసిన చర్యలను గురించి తమ ప్రభుత్వ నూదనలకు ఎదురుచూస్తున్నట్లు సూడాన్ ప్రతినిధి వరం తెలియజేసింది.

ఐర్లాండ్ ప్రతినిధి ఫ్రెడరిక్ బోలండ్‌ను సమితి అధ్యక్షపదవికి నిలబెట్టాలని కొంతమంది పరిశీలకులు అంటున్నారు. ఈ సంవత్సరం అధ్యక్షపదవికి పాశ్చాత్య యూరప్ రాజ్యానికియాలని కోరేవారు. ఐర్లాండ్ అభ్యర్థిత్వంతో సంతృప్తి పొందుతారని వీరు అన్నారు. మరో ఆలోచన ఏమంటే ఐర్లాండ్ రోమన్ కాథలిక్ దేశం కావడంవల్ల దక్షిణఅమెరికా రాజ్యాలు ఇరకయ్యా ఇందుకు అంగీకరిస్తాయిట. దక్షిణఅమెరికా రాజ్యాలు అంగీకరించడంవల్ల, కమ్యూనిస్టులుకూడా అంగీకరించక తప్పనిపరిస్థితి వస్తుందని భావిస్తున్నారు.

లెబనాన్‌కు అరబ్‌లీగ్‌లో వ్యతిరేకత

కైరో, సెప్టెంబరు 9: సమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షపదవికి సూడాన్ విదేశాంగమంత్రి మహమ్మద్ మెజూబ్‌ను నిలబెట్టాలని అరబ్ లీగ్ ఏకగ్రీవంగా నిర్ణయించింది.

లెబనాన్ విదేశాంగమంత్రి డాక్టర్ మాలిక్ అభ్యర్థిత్వాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న లెబనాన్ ప్రతినిధులు సమర్థించారు. కాని ఒక జోర్డానియన్ లీగ్‌లోని మిగిలిన రాజ్యాలన్నీ ఇందుకు వ్యతిరేకించాయి.

లెబనాన్‌కు అవకాశం ఇవ్వడంలో తమకు అభ్యంతరంలేదనీ, కాని అరబ్ లీగ్ రాజ్యాల విశ్వాసాన్ని చూరగొని ఉండాలని వీరు అన్నారు.

మరి కొద్దిసేపటిలో జనరల్ చెహాబ్ అధ్యక్షతలో క్రొత్తప్రభుత్వాన్ని నెలకొల్పే లెబనాన్ ప్రతిపక్షాలు సైతం డాక్టర్ మాలిక్‌ను సమర్థించలేదు. మాలిక్‌కు బదులు లెబనాన్ విదేశాంగశాఖమాజీ ప్రధానకార్యదర్శి డాక్టర్ సౌహూద్ అమ్మాన్‌ను పెట్టాలని వీరు కోరారు.

అమెరికా విధానాలను ఆమోదించడంవల్లా, ఎంతో కాలంగా అవలంబిస్తున్న లెబనాన్ తటస్థవిధానాన్ని భగ్నంచేసినందువల్లా డాక్టర్ మాలిక్‌ను అరబ్ లీగ్ రాజ్యాలు వ్యతిరేకించాయి.

శాసనసభ సభ్యుని ఉపవాసం విరమణ

లండన్, సెప్టెంబరు 10: పార్లమెంటు సభ్యుడైన శ్రీ పిచ్చన్‌లాల్ సత్యాగ్రహంతో పాటు 20రోజులుగా నిరశన వ్రతం సాగిస్తున్న ఉత్తర ప్రదేశ్ శాసన సభ సభ్యుడు ఇవాళ వ్రతం చాలించారు.

ఆహార పరిస్థితిపై సాగుతున్న ఆందోళన సందర్భంలో ఈ ఉదయం మరో ఇద్దరు ప్రజాపోలీసులను పోలీసులు అరెస్టుచేశారు. వీరు ప్రా. అమ్రావి, ఆత్మీ బ్రహ్మచారి. ఇందులో బ్రహ్మచారిని ప్రజాసోషలిస్టుపార్టీ కార్యాలయంలో అరెస్టు చేశారట.

ఆకాశవాణి

శుక్రవారం, సెప్టెంబరు 12

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 కె. వా 7.15 వాగీశ్వర వారాయణ్ 8 అం. వా 8.15 హిం. వా 8.30 హిందూస్థానీ సంగీతపాఠం 8.45 భజన్.

మ॥ 12.30 భజన్ 1 శ్రీ సంసార్ (హిందీ) 1.45 విరామసంగీతం 1.50 కె. వా 2 శాస్త్రీయసంగీత్ 2.10 ఉ. వా 2.20 ఉన్నతి పాఠశాలలకు 2.50 విరామసంగీతం 3 మాధ్యమిక పాఠశాలలకు 3.30 విరామసంగీతం 3.45 పాఠశాలలకు (ఉర్దూ) 4.15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వా: 6.15 గ్రామసీమ 7 కె. వా 7.15 గ్రామసీమ 7.30 ఆర్. డి. ముత్తుకుమారస్వామి ఆర్. డి. వైద్యనాథన్: వాద్యస్వరం (తిరుచ్చినుంచి రిలే) 9 అం. వా 9.15 ఉ. వా 9.30 గీతావళి 9.50 గాంధీ దర్శ, 10 కె. ఎం. డోమింగో: వయొలిన్ 10.30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6.50 ఎ వలె, 8.15 వాద్య స్వరం, 8.30 ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12.30 ఎ వలె, 1. ఎస్. సూర్యనారాయణ రాజు, 1.30 వయొలిన్, 1.50 ఎ వలె, 2 10 డి. కె. పట్టమ్మాళ్, 2.20 ఎ వలె, 3.45 బిందుమాధవ వరదరాజ అయ్యంగార్, 4.15 వాతావరణసూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6. ఎ వలె, 9.15 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి, 9.30 ఎ వలె, 10. కర్నాటక శాస్త్రీయ సంగీతం, 10.30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.35 ప్రసారతరంగిణి, 6.40 భక్తిరంజని, 7. కె. వా; 7.18 పి. పళ్ళారావు: క్లారినెట్, 7.40 గాంధీదర్శ, 8. అం. వా; 8.15 హిం. వా.

మ॥ 1. ఆకాశవాణి రికార్డులు, 1.30 శాస్త్రీయసంగీత్, 1.40 హిం. వా; 1.50 కె. వా; 2. వేణువు, 2.20 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాదు నుంచి రిలే), 2.20 వేణువు, 3. మాధ్యమిక పాఠశాలలకు, 3.30 వాతావరణ సూచన.

సా॥ 6. స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.15 గ్రామస్థుల కార్యక్రమం, 7. కె. వా; 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 ఆర్. డి. ముత్తుకుమారస్వామి, ఆర్. డి. వైద్యనాథన్: వాద్యస్వరం (తిరుచ్చినుంచి రిలే), 9. అం. వా; 9.15 దయ్యాలకొండ: వాటిక, 9.30 గీతావళి (హైదరాబాదునుంచి రిలే), 9.50 పి. పళ్ళారావు: కొరిబెట్, 10.30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 7 తుదిప్పాడలి గళ్. 7.10 కార్యక్రమ వివరణ (తమిళం) 7.15 తమిళమున వా॥ 7.30 సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు (తిరుచ్చినుంచి రిలే)

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1 మాదరి విగ్రహ 1.30 గీతమంజరి 1.40 హిందీలో వార్తలు 1.50 గానమంజరి 2 తమిళమున వా॥ 2.10 ఉన్నతి పాఠశాలలకు (తమిళం) 2.40 వాతావరణ సూచన.

సా॥ 5.30 జానపద సంగీతపాఠం (తమిళం) 5.45 గాంధీదర్శ (తమిళం) 6 భజన్ 6.05 ప్రాంతీయ వార్తలు (తమిళం) 6.15 వి. ఎ. సుందరిగారి 6.45 రాజం పుష్పవనం 7.15 తమిళమున వా॥ 7.30 ముత్తుకుమారస్వామి, ఆర్. డి. వైద్యనాథన్: వాద్యస్వరం (తిరుచ్చినుంచి రిలే) 9 ఆకాశవాణి రికార్డులు 9.15 ఆకాశవాణి వాద్య గోష్ఠి 9.30 సుగమ సంగీత్ 9.50 పాశ్చాత్య సంగీతం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 7 కె. వా. 7.15 వాద్య సంగీతం 7.30 ఎ వలె 8 అం. వా.

(211.8 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12.30 ప్రసార సమాప్తి 1 గీతమాలిక 1.30 అం. వా. 1.40 గీతమంజరి 1.50 కె. వా. 2 ఆకాశవాణి కార్డులు 2.20 ఉన్నత పాఠశాలలకు, 2.50 వేణువు (విజయవాడనుంచి రిలే 3 మాధ్యమిక పాఠశాలలకు 3.30 వాతావరణ సూచన.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం 5.50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమం 7 కె. వా. 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 ఎ వలె 9 అం. వా. 9.15 అంగ్ల కార్యక్రమం 9.25 విరామ సంగీతం 9.45 గానవలరి 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

వీరంకిలాకులో పశువైద్యశాల

హైదరాబాదు, సెప్టెంబరు 10: కృష్ణాజిల్లా వీరంకిలాకులో ఒక పశువైద్యశాలను ఏర్పరచటానికి ప్రభుత్వం సమ్మతించింది. అక్కడ ప్రస్తుతమున్న పశువైద్యశాలను కొండపల్లికి మార్చుతారు.

క్రీడారంగం:

మెకార్ట్నే మృతి

సుప్రసిద్ధ క్రికెట్ ఆటగాడు

సిడ్నీ, సెప్టెంబరు 9: సుప్రసిద్ధ క్రికెట్ ఆటగాడు సి. జి. మెకార్ట్నే నేడు అక్కడ మృతిచెందారు. ఆయన వయసు 72 సంవత్సరాలు.

క్రికెట్ ప్రపంచంలో ఆయన "గవర్నర్ జనరల్" పేరుతో ప్రసిద్ధి చెందారు. ఆస్ట్రేలియాలో జన్మించిన ఉత్తమమైన క్రికెట్ ఆటగాళ్ళలో అగ్రగణ్యులు. గొప్ప బాట్స్‌మన్.

కేరళ ప్రజల భయాందోళనలు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ప్రకటన

ఎర్నాకుళం, సెప్టెంబర్ 9: కేరళలో రక్షణ లేదనే భయాందోళనలు అక్కడి ప్రజలకు కలవని అనడంలో కాంగ్రెసు పక్షపాతదృష్టితో వ్యవహరిస్తోందని కేరళ ముఖ్యమంత్రి అన్నా ఈనాడు కేరళప్రజలలో చెప్పకోతగ్గంతగా అటువంటి భయాందోళనలు కలవని తమ పర్యటనానుభవంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ చెప్పారు.

రాష్ట్రంలో పర్యటించిన తరువాత శ్రీ ధేబర్ ఇంకా ఇట్లా చెప్పారు: "రక్షణ లేదని కేరళ ప్రజలలో చెప్పకోతగ్గంతమంది భయపడుతున్నారని అనడంలో కాంగ్రెసు పాక్షికదృష్టితో వ్యవహరిస్తోంది అని అనేహక్కు కేరళ ముఖ్యమంత్రికి ఉన్నది. అయితే, వారి ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని కార్య విధానాల ఫలితంగానే ప్రజలకు ఇటువంటి భయాందోళనలు కలిగినవని కేరళ ముఖ్యమంత్రి అవగాహన చేసుకోకపోగే ఆయన చాలా తప్పుచేసిన వారవుతారని మాత్రం గట్టిగా చెబుతున్నాను.

ప్రభుత్వం అనుసరించే ఒక విధానం వల్ల రాష్ట్రములో శాంతి భద్రతలకు చెరుపు కలిగితే ప్రాణానికీ, ఆస్తికీ భద్రత అనేది లేకుండా పోయిందన్నమాట. ప్రభుత్వం అనుసరించే ఒక విధానంవల్ల, రాష్ట్రం ఆర్థికవ్యవస్థకు చెరుపు కలిగితే అది నివర్తక అవుతుంది. అదే విధముగా ఒక విధానంవల్ల పరిపాలనా నిర్వహణకు చెరుపుకలిగితే, పరిపాలనా నిర్వహణ సిబ్బందిలో పూనిక, ఉత్సాహం తగ్గిపోయిన వన్నమాట.

"కేరళలో ప్రజాభిప్రాయములో కొంత పందలనం వచ్చినందుకు సంతోషం. కొన్ని సంవత్సరాల క్రిందట తాము సంపాదించుకొన్న రాజ్యాంగ హక్కులకూ, సత్వాలకూ కొంత చెరుపు జరుగుతోందనీ, అతిక్రమణ జరుగుతోందనీ కేరళలోని స్త్రీపురుషులూ, పిల్లలూ భావిస్తున్నట్టు నా పర్యటనలో నాకు తెలిసింది. కేరళలో కొత్తగా ఏర్పడిన వాతావరణం కాంగ్రెసుకు లేదా ఇంకో రాజకీయ పార్టీ దానికి అనుకూలముగా ఉండకపోవచ్చు. అటువంటికి విరుద్ధముగా, ప్రభుత్వం ఆపూర్వమైనదేదో చేస్తాందన్న సమంజసమైన భావం కేరళ ప్రజలలో ఉన్నది."

ప్రజాస్వామిక దృష్టిని పటిష్టంచేసే ఆశయంతో ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు కొందరు యే ర్పాటు చేసిన "ప్రజాస్వామిక ప్రచురణల సంఘం" ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ ధేబర్ పై విధంగా అన్నారు. మలయాళం దినపత్రిక "దీప బంధు" నిర్వహణనూ, ఆంగ్లదినపత్రిక "కేర్లీ కేరళ" నిర్వహణకు ఈ సంస్థ తీసుకొంటుంది. సమాచార కేంద్రాలనూ, ముద్రాణాలయాలనూ ఏర్పాటు చేస్తారు. పుస్తకాలనూ కరపత్రాలవంటి వాటినికూడా ప్రచురిస్తారు. ప్రారంభోత్సవ సభకు 'మళయాళ మనోరమ' సంపాదకుడు శ్రీ ఎమ్. చెరియన్ అధ్యక్షత వహించారు.

శ్రీ ధేబర్ ఇట్లా అన్నారు: "ఏవేవో సంఘటనలు జరిగినందున కేరళ ప్రజలకు భయాందోళనలు కలిగినవనీ, చిన్నరీతి నివేదం అరవరచుకుని సినిమాలు పడతారనీ కొన్ని వార్తలు గా అనుకున్నాను. అయితే ఇక్కడకు వచ్చి పర్యటించిన తరువాత నాకు తెలిసిన సంగతులను ప్రజలకు తెలియజేయడం నా విధి అయినది."

"నా స్వవాలను తెలుసుకొన్న తరువాత అభిప్రాయాలను ప్రజలకు తెలియజేసే పద్ధతిలో మనము శిక్షణపొందాము. నా స్వవాలను తెలుసుకున్న తరువాత బాధ్యమైనంత స్పష్టంగా వాటిని ప్రజల ఎదట పెడతాము. నేనుకూడా కేరళ ముఖ్యమంత్రికి నా స్వవాలను తెలియజేశాను."

"ప్రజాస్వామిక శక్తులను బలపరచడమే ప్రజాస్వామిక ప్రచురణల సంస్థ వంటి సంస్థలు ప్రచురించదలచిన పత్రికల ప్రథమ లక్ష్యం కావాలి. ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులను అటువంటి పత్రిక వ్యతిరేకిస్తుంది. అస్పష్టంగా పరోక్షంగా ప్రజాస్వామికాన్ని వ్యతిరేకిస్తున్న శక్తులను ప్రజాస్వామిక శక్తులుగా కూర్చడానికి అటువంటి పత్రిక వివిధ దశలలోనూ యత్నిస్తుంది. రాజకీయపక్షం పత్రికగా పనిచేసే పత్రికతన ప్రాథమిక లక్ష్యాలను సాధించటంకంటే వేరే ఆశయమేమీ ఉండదు. ఎన్నికపాలు వచ్చినా రెళ్ళు చెయ్యరాదు. ఇంకొక దృష్టితో ఆలోచించరాదు. ఇప్పుడు ఈ పత్రిక ఆశయం ప్రజాస్వామ్యం కనుక అదృష్టితో ఆలోచించాలి."

"కేరళలో ఓరకమైన ఆయోమయ స్థితి ఏర్పడినది: దీనిని పనిచెయ్యడానికి వీలులేదని అనడం లేదు. సరిచేసే యత్నం ఉంటే, కనీసం అవతలి పక్షం అభిప్రాయాలను తెలుసుకోవాలనే యత్నం ఉంటే ఈ పరిస్థితిని సరిచేయవచ్చు. అభ్యున్నతి ఆశయమైతే నిర్మాణకృషి ఎంత జరగాలో ఎవరూ చెప్పలేరు. అదేవిధంగా ఈ స్థితి ఇంకా ఎంతకాలం అవుతుందేమో కూడా ఎవరూ చెప్పలేరు. కనుక నిర్మాణకృషి చేసే వారందరినీ అభ్యున్నతి పాధనకు కలుపుకోవడానికి ఈ పత్రిక యత్నించాలి. సంఘర్షణలు తగ్గేందుకు యత్నించాలి."

"ఆధునిక సమాజ వ్యవస్థలో సమాచార ప్రసార సాధనాలకు అధిక ప్రాముఖ్యం ఉన్నది. పరిపాలనా నిర్వహణలో అయితే నేమి ఇతరత్రా అయితే నేమి పెటి ప్రాముఖ్యం ఎక్కువయినది."

"కాంగ్రెసుకు సంబంధించినంతవరకూ పది సంవత్సరాలకిందట గాంధీజీ హరిజన వారపత్రికలో కాంగ్రెసు సందేశాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్లేది. కాంగ్రెసు అధికార సందేశాలూ, నాయకుల సందేశాలూ వాటిలో చేలు పడేవి. గాంధీజీ మరణానంతరం, దురదృష్టవశాత్తు, కేంద్రంలో కూడా అటువంటి పత్రికను ఏర్పాటుచేయడం సాధ్యం కాకపోయినది. అయితే దేశంలోని పత్రికలలో చాలా పత్రికలు ఈ విషయంలో తమ విధిని సక్రమంగానే నిర్వహించినందుకు వాటికి కృతజ్ఞత చెబుతున్నాను."

"అయితే ఒక్కొక్కప్పుడు స్థానిక సమస్యలు వస్తవి. ప్రజలకు అడమరచి చెప్పవలసిన ప్రత్యేక సమస్యలు ఉంటవి. రాష్ట్రంలోని ప్రజల పట్ల తమవిధినీ, రాష్ట్రేతర ప్రాంతాలలోని ప్రజలపట్ల తమవిధినీ సక్రమంగా నిర్వహించ వలసిన సందర్భాలలో, కేరళలో ఇప్పుడేర్పడిన ప్రత్యేక పరిస్థితి వంటి దేర్పడినప్పుడు, కేవలం అనువాదాలను ప్రచురించే దినపత్రికగానీ, వారపత్రికగానీ, ఈ పరిస్థితికి తగ్గటు వ్యవహరించ లేదు. కనుక వాస్తవాలను ప్రజలకు అందజేయగల పత్రికకావాలి."

"సత్యమూ, అసత్యమూ కూడా ప్రసారమవుతవి. అయితే అసత్యం అతిత్వరగా ప్రసారమవుతుంది. సత్యం నెమ్మదిగా తెలిపవచ్చి, అంతిమ విజయాన్ని బాధిస్తుందని మన అనుభవం."

కొట్టాయం జిల్లా కమ్యూనిస్టుల విజ్ఞప్తి

కొట్టాయం, సెప్టెంబరు 9:— ప్రజాస్వామిక సిద్ధాంతాలకు విభిన్నంగా కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ వ్యవహరించలేదంటూ, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్‌కు కొట్టాయంజిల్లా కమ్యూనిస్టు పార్టీతరఫున నిన్న ఒకవిజ్ఞప్తిని సమర్పించారు. ఆహారసమస్య పరిష్కారంలోనే కాక, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ కూడా సహకరించవలసినదిగా విజ్ఞప్తిలో కాంగ్రెసును కోరారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాల మంచి చెడులను నిర్ణయించడంలో కాంగ్రెసు అధ్యక్షుడు ద్వివిధ పరిమాణాలను అవలంభిస్తున్నందుకు విజ్ఞప్తిలో విచారం ప్రకటించారు.

విజ్ఞప్తిలో ఇట్లా ఉన్నది: "కమ్యూనిస్టు పార్టీపై దౌర్జన్యం చేయవలసినదిగా కాంగ్రెసు నాయకులు బహిరంగంగా ప్రచారం చేస్తున్నారు; శాంతి భద్రతలకు చెరుపు తీసుకురావలసినదిగా ప్రజలకూ, ప్రభుత్వోద్యోగులకూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ జిల్లాలోని 'క్రిస్టాఫర్' సంస్థ సంగతిని దృష్టిలో పెట్టుకొని పైన వివరించిన అంశాలను పరిశీలించాలి."

"కమ్యూనిస్టు శక్తులన్నింటినీ కేంద్రీకరింప చెయ్యడానికే ప్రజాసంఘాలను ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణ నిరాధారమైనది. జిల్లాలోని ఈ సంఘాలన్నింటిలోనూ కాంగ్రెసుకే అధిక సంఖ్యాబలం ఉన్నది. ఎన్. ఇ. ఎస్. సలహా సంఘంవంటి అనేక సంఘాలలో మచ్చుకు ఒక్క కమ్యూనిస్టు సభ్యుడైనా కనిపించడు."

"విద్యార్థులు జరిపిన ఉద్యమాన్ని వ్యతిరేకించినవారు దౌర్జన్యం చేసిన సందర్భం ఒక్కటైనా కనిపించదు. మరి దౌర్జన్యాలు జరిగినవి. 16 బస్సులకు నష్టం సంభవించింది. ఒక వ్యాపారసంస్థ నిర్వహణలోని బస్సులకు రు 15 వేల నష్టం సంభవించింది. కొట్టాయంలో జరిగిన తిల్లిదండ్రుల సభకు కాంగ్రెసు వాదులు పాడు చేశారు."

భారత దేశానికి అమెరికా అప్పు

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం రంగం పరిశ్రమలంటూ ఆశ్రయ పుండవని శ్రీ మొరార్జీ అమెరికావారికి తెలియజేశారు. వ్యక్తిస్వామికరంగం పెరుగుతోంది కాబట్టి ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు అనవసరం అని శ్రీ మొరార్జీ అన్నారు.

శ్రీ మొరార్జీ ఇక్కడినుంచి న్యూయార్కుకు బయలుదేరి పోతున్నారు. న్యూయార్కులో అమెరికా పెట్టుబడిదార్లతోను పడ్డి వ్యాపారులతోను ఈయన మాట్లాడుతారు.

ఇవ్వాళ్ళ ఇక్కడ శ్రీ మొరార్జీ అంతర్జాతీయ ఋణ ప్రదాన వ్యవస్థ అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ గార్నర్‌తో మాట్లాడారు. ఈ సంస్థకు ప్రపంచ బ్యాంకులో ఒకభాగం. విదేశాలలో పెట్టుబడిదార్లకు అప్పులు ఇస్తుంటుంది. వారితో కలిసి పరిశ్రమలలో భాగస్వామ్యం వహిస్తుంటుంది. ఈ సంస్థను గూడా భారతదేశంలో డబ్బు పెట్టవలసిందిగా అడిగారు కాని ఆ సంస్థ ఇంకా ఆలోచిస్తోంది ఎటువంటి నిర్ణయము చేసుకోలేదు. శ్రీదేశాయి ఈ సంస్థ అధ్యక్షునితో భారతదేశం ఆర్థిక వ్యవహారాలను గూర్చి 30 నిమిషాలసేపు మాట్లాడారు.

అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగులతో గూడా శ్రీ దేశాయ్ తిరిగి మంతనాలు జరిపారు. ఈ మంతనాల అనంతరం శ్రీ డలెస్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతు బహుదేశాలు కలిసి ఆదుకోవడం వల్ల భారతదేశం విదేశద్రవ్యపు చిక్కులను దాటుగలుగుతుందని అని చెప్పారు. అన్నిదేశాలు (అంటే ప్రపంచంలో అన్నిదేశాలు అని కాదు) బ్రిటన్ పశ్చిమ జర్మనీ జపాను మొదలైన పెట్టుబడి దారీదేశాలు కలిసి అమెరికా భారతదేశానికి సహాయం చేస్తుందిగాని, ఒక్క అమెరికా తానై అంత సహాయాన్ని చెయ్యదని ఆయన విశదం చేశారు.

కలకత్తాలో విద్యార్థుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

విద్యార్థులు అక్కడే రస్తా మీద బైఠాయించారు. క్రిందటి రాత్రి గూడా, యిదే ప్రాంతంలో బైఠాయించిన 80 మంది విద్యార్థులను, పోలీసులు అరెస్టుచేయటం జరిగింది.

కలకత్తాలోని 7 కళాశాలలో జీతం 2 రూ పెంచవలందుకు, ప్రభుత్వ అధ్యర్యంలోని కళాశాలలో పెలకు ఒక రూపాయి చొప్పున అభివృద్ధి రుసుము విధించినందుకు, నిరసనగా, విద్యార్థులు యీ ఆందోళన ప్రారంభించారు. ఒక కళాశాలలో 15 వందల కంటె ఎక్కువ మందిని చెల్లుకొరాదంటూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుకు గూడా వీరు అభ్యంతరం తెలిపారు. మిగిలిపోయే విద్యార్థులకు వేరేఏర్పాటు చేయకుండా యిట్లా ఆదేశించటం అక్రమమని విద్యార్థులవాదము.

ఈ 22 వరకు కారాగారవాసం

గత రాత్రి అరెసయిన 79 మంది విద్యార్థులను పోలీసులు మేజస్ట్రీటు ముందు హాజరు పరిచారు.

వందేసి రూపాయల చొప్పున వ్యక్తిహామీ ప్రకారమైన విడుదలచేయవలసినదిగా మేజస్ట్రీటు ఉత్తర్వు చేశారు. కాని విద్యార్థులు నిరాకరించటం వల్ల యీ 22 వరకు జైలులో నిర్బంధించవలసినదిగా ఆదేశించారు.

ఉత్తరప్రదేశ్ ప్రతిపక్షాలచే శాసనసభల బహిష్కారం

ఆహార సమస్యపై రాష్ట్రప్రభుత్వ విధానానికి నిరసనగా

లక్నో, సెప్టెంబరు 9: ఆహారసమస్య విషయంలో రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న "ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాని"కి నిరసనగా శాసనసభల ప్రస్తుత సమావేశాలను నిషేధించాలని ఉత్తరప్రదేశ్ విధానసభ, ఎగువసభలలోని ప్రతిపక్షాలన్నీ నిర్ణయించాయి.

ఈ నిర్ణయాన్ని ఇండిపెండెంట్ ప్రోగ్రెసివ్ లెజిస్లేచర్ పార్టికి చెందిన ఒకేఒక సభ్యుడుమాత్రం ఆమోదించలేదు. విధానసభలో ప్రజాసోషలిస్టు, సోషలిస్టు, జనసంఘం, కమ్యూనిస్టు, ఇండిపెండెంట్ ప్రోగ్రెసివ్ పార్టీలకు చెందిన 148 మంది సభ్యులు ప్రతిపక్షంలో వున్నారు. శాసనసభలో మొత్తం సభ్యులసంఖ్య 431. విధానపరిషత్ (ఎగువసభ)లో ప్రతిపక్షాలకు చెందినవారు 28 మంది, స్వతంత్రులు ఐదుగురు ఉన్నారు. వాలుగుస్థానాలు ఖాళీగా ఉన్నాయి.

ఆహారసమస్యపై ఆందోళన విషయంలో రెండుశాసనసభలలోనూ ప్రతిపక్షాలకు చెందిన నలుగురు నాయకులు నిర్బంధంలో ఉన్నారు. వీరిలో శాసనసభకు చెందినవారు శ్రీ త్రిలోక్ సింగ్ ((ప. సో.), శ్రీ దూబే (జనసంఘం), శ్రీ ఝుంఝున్‌వాలా (స్యూ), ఎగువసభకు చెందినవారు డాక్టర్ ఎ. జె. ఫరీద్ ((ప. సో.)

విధానసభలో సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్‌ను 15 రోజులపాటు శాసనసభ సమావేశాల నుండి బహిష్కరించారు.

నిన్న విధానసభలో జరిగిన సంఘటనలపై చర్చ జరపాలని ఎగువసభలో ప్రతిపక్షసభ్యులు కోరారు. కాని ఇందుకు అధ్యక్షుడు అంగీకరించలేదు. దీనికి నిరసనగా ఈ సమావేశానికి తాము హాజరుకామని ప్రతిపక్షసభ్యులు ప్రకటించారు.

శాసనసభనుండి ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

ఆహారసమస్యపై ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానానికి నిరసనగా తాము ప్రస్తుత శాసనసభా సమావేశాలకు హాజరుకామని విధాన సభలో ఐదు ప్రతిపక్షాల నాయకులూ ప్రకటించారు. ఇండిపెండెంట్ ప్రోగ్రెసివ్ పార్టికి చెందిన శ్రీ జగన్నాథ్ లాహిరీ మినహా ప్రతిపక్షసభ్యులంతా సమావేశం నుండి వెళ్లిపోయారు.

శాసనసభలో నిన్న జరిగిన సంఘటనలపై ప్రతిపక్ష సభ్యులు అనేక అభ్యంతరాలు తెలిపారు. ఇందువల్ల సభలో చాలా గందరగోళం బయలుదేరింది. కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కోపంతో, చాలా దురుసుగా విమర్శించుకొన్నారు. సభాపతి ఉభయులనూ హెచ్చరించారు. సభాకార్యక్రమానికి భంగం కలుగచేయడానికి సిద్ధంకాకుండా సభ్యులు సభనుండి వెళ్లిపోవటం జరిగింది.

సభాపతి ఆదేశాన్ని ధిక్కరించడం, మార్షల్‌ను ఎదిరించడం వంటి చర్యలకు పూనుకున్నందున శ్రీ రాజ్ నారాయణ్ ప్రవర్తనపై హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నందకుమార్ దేవ్ నోటీసు ఇచ్చారు. శ్రీ రాజ్ నారాయణ్‌ను సభనుండి బహిష్కరించారనీ, ఆ వ్యవధి పూర్తయ్యేవరకూ దీనినిచర్చించే వీలేదనీ సభాపతి చెప్పారు. నిన్నటిసంఘటనలో ఉన్న 12నుంది సోషలిస్టు సభ్యులపైనా ఇలాంటి తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కూడా సభాపతి అంగీకరించలేదు.

ప్రతాప్‌సింగ్ ((ప్రతిపక్ష): శ్రీ రాజ్ నారాయణ్‌తో పాటు ఇతర సోషలిస్టు సభ్యులను కూడా తీసుకు వెళ్ళవలసిందని ఉత్తర్వులున్నాయా?

సభాపతి: అలాంటి ఉత్తర్వు లేనాట నిజమే. కాని ఒక్కొక్కరిని గురించీ ఉత్తర్వులు ఈయవలసివస్తే, పరిస్థితిని అదుపులోనికి తేవడం చాలా కష్టం. అందువల్ల ముందు అడ్డంపలను తొలగించాలి.

రాంస్వరూప్‌వర్మ (సోష): సభా ప్రాంగణం అంటే అర్థం ఏమిటి? (శ్రీ నారాయణ్‌ను, ఇతర సభ్యులను సభాభవనం బయటకు తీసుకువెళ్ళారు).

సభాపతి: దీనికి సంబంధించి నిర్దిష్ట వివరణ లేదు. సభకు సంబంధించిన ఆవరణ అంతా ప్రాంగణం క్రిందికే వస్తుందని క్రిందటి జూలైలో తీర్పుఇచ్చాను. దీనిలో పార్టీగదులు, గ్రంథాలయాలు, శాసనసభ, కార్యాలయం, సభాపతి, ఉపసభాపతి గదులు అన్నీ వస్తాయి. అయితే ముందుగా అనుమతి పొందినవారితో శ్రీ నారాయణ్ మాట్లాడవచ్చు. ప్రతిపక్ష సభ్యులు సభనుండి వెళ్ళిపోతూండగా సభాపతి ఇలా అన్నారు: "ఆహారసమస్య విషయంలో ప్రభుత్వంతో సహకరించేందుకు అన్నిమార్గాలనూ అన్వేషిస్తారనే ఆశిస్తున్నాను. వాటి త్వరలోనే తిరిగి శాసనసభ సమావేశానికి హాజరు కావాలని అనుకుంటున్నాను."

ముఖ్యమంత్రితో కృపలానీ చర్చ

లక్నో, సెప్టెంబరు 9: రాష్ట్రంలో ఆహారసమస్యపై ఆందోళన సందర్భంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ప్రజాపోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ విమర్శించారు.

ప్రతిపక్షాల సహకారంతో ఆహార పరిశీలక సంఘాన్ని ఏర్పాటుచేయాలనీ, ఈ సందర్భంలో అరెస్టు చేసినవారిని విడుదలచేయాలనీ ప్రభుత్వానికి ఆయన సూచించారు. కేంద్రంలో ఆహార సమస్య పరిశీలనకు అఖిలపక్ష సంఘం ఏర్పాటుచేయాలన్న శ్రీ సెహూ సూచనను ప్రతిపక్షాలు ఆమోదించాయనీ, అదే విధంగా రాష్ట్రాలలో కూడ సంఘాలను ఏర్పాటుచేస్తే ఇందుకు ప్రతిపక్షాలు అంగీకరిస్తాయనే ఆశిస్తున్నానని అన్నారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ను శ్రీ కృపలానీ కలిసిలోసున్నారు. దీనికి సంబంధించిన ప్రశ్నకు సమాధానంఇస్తూ, ప్రభుత్వానికీ, ప్రతిపక్షాలకూ నున్న రాజీకు దర్పణానికి మధ్యవర్తిగా తాము వ్యవహరించడం లేదనీ, మధ్యవర్తిత్వం నెరుపవలసిందిని తమను ఏపార్టీ కోరలేదనీ అన్నారు.

63 మంది సత్యాగ్రహుల అరెస్టు

అలహాబాదు, సెప్టెంబరు 9: ఈరోజు మధ్యాహ్నం పోలీసులు 63 మంది సత్యాగ్రహులను అరెస్టు చేశారు. కాంగ్రెస్ భవనంవద్ద గత 82 గంటలనుండి నిరాహారదీక్ష ప్రారంభించిన 82 మంది స్త్రీలుకూడా వీరిలో ఉన్నారు.

మొత్తం ఇంతవరకూ 829 మందిని అరెస్టుచేశారు. వీరిలో 319 మంది కమ్యూనిస్టుపార్టికి 816 మంది ప్రజాసోషలిస్టుపార్టికి చెందినవారు ఉన్నారు.

ఖైదీల మార్పిడి

(1 వ పేజీ తరువాయి)

సమర్పించి వచ్చారు.

పోర్చుగల్లుకు పాకిస్తాన్‌తో యుద్ధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: పాకిస్తాన్ గోవాపై పోర్చుగల్లు ఆధిపత్యానికి మద్దతునిచ్చే విధానం అవలంబించటం ఆశ్చర్యకరమైన విషయమని నేడు లోక్‌సభలో ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అల్లీఖాన్ అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో, పాకిస్తాన్ ఇటీవల గోవాతో చేసుకొన్న వ్యాపార, వ్యోమయాన ఒడంబడికల పట్ల భారత ప్రభుత్వ వైఖరి ఏమిటని కొందరు అడిగారు. అందుకు జవాబుగా శ్రీ సాదత్ అల్లీఖాన్ ఇట్లా అన్నారు: పాకిస్తాన్ ఇతరదేశాలతో తన ఇష్టం వచ్చిన ఒడంబడికలు చేసుకోవచ్చు. వాటిలో కొన్నిటికి భారతదేశం అంటే అయిష్టమే మూలంగా కనిపిస్తూవుంటే భారత ప్రభుత్వం చింతించటం తప్ప ఏమీచేయలేదు. భారతప్రజల మాదిరిగానే పాకిస్తాన్ ప్రజలు కూడా ఆధిపత్య అనుభవం వున్నవారే. ఉభయ ప్రజా బలప పరిపాలనను తీవ్రంగా తెగడినవారే. అందుచేత పాకిస్తాను గోవాపై పోర్చుగల్లు ఆధిపత్యానికి మద్దతునిచ్చే విధానం అవలంబించటం ఆశ్చర్యకరం.

పాక్ ప్రభుత్వ నిర్బంధంలో జాతీయనాయకుని మృతి

షిల్లాంగ్, సెప్టెంబర్ 8: తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం, క్రిందటి నెలలో అరెస్టుచేసి, నిర్బంధంలో ఉంచిన ప్రముఖ జాతీయనాయకుడు శ్రీ మనోరంజన్ దత్తా, సిల్హెట్ జిల్లా ఖైదులో గత శనివారంనాడు మరణించాడని, యిక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది. రెండు వందలమంది హిందువులతోపాటు వీరినిగూడా అరెస్టు చేశారు.

సిల్హెట్‌లో ప్రముఖవ్యక్తి అయిన శ్రీ దత్తా వయస్సు 52 సంవత్సరాలు. ఏవిధమైన విచారణ జరుపకుండానే వీరిని నిర్బంధంలో ఉంచారు.

బాంబర్ విమానాలు గుద్దుకొని 12 మంది మృతి

స్పోకేన్ (వాషింగ్టన్), సెప్టెంబరు 9: విమాన దళానికి చెందిన రెండు బ్రహ్మాండమైన జెట్ బాంబర్లు ఒకదానికొకటిగుద్దుకొని భగభగమండుతూ కూలిపోయాయి. వాటిలో వున్న 16 మంది వైమానికులలో 12 మంది మృతి చెందారు.

అరబ్ లీగ్: సమితిలో ప్రాంతీయ సంస్థ హోదాకోసం యత్నం

పశ్చిమాసియా సమస్యలపై రాజకీయ సంఘం తీర్మానాలు

కైరో, సెప్టెంబర్ 9: ఐక్యరాజ్యసమితికి లోబడి పనిచేసే ప్రాంతీయసంస్థగా, అరబ్ లీగ్‌కు పరిగణన సంపాదించే నిమిత్తం సభ్యత్వరాజ్యాలు గట్టిగా కృషిచేయాలని అరబ్ లీగ్ రాజకీయసంఘం ఇవాళటి సమావేశంలో తీర్మానించింది.

వచ్చే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో ఒమాన్ తగా వాను దర్పకు తీసుకొనివారావాలని, అరబ్ లీగ్ ఏకగ్రీవంగా నిశ్చయించింది. స్వయం నిర్ణయాధికార ప్రతిపత్తికీ, స్వాతంత్ర్యానికీ, సైప్రస్ ప్రజల హక్కును బలపర్చాలని తీర్మానించింది. ఏడెన్ మొదలైన రక్షిత ప్రాంతాలు సహా దక్షిణ అరేబియాలో బ్రిటిష్ దురాక్రమణ గురించి, సభ్యత్వ రాజ్యాలు ఎప్పటికప్పుడు సమితికి తెలియపరుస్తూ ఉండాలని, లీగ్ ఆదేశించింది.

ఆల్జీరియా స్వాతంత్ర్యపోరాటానికి అరబ్ లీగ్ సభ్యత్వ రాజ్యాలన్నీ సాలీనా 120 లక్షల పౌన్లు విరాళంగా ఇవ్వాలని అరబ్ లీగ్ నిశ్చయించింది.

పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి బలప్రయోగం తగదని ఖండిస్తూ, అరబ్ రాజ్యాలు లీగ్ నిబంధనలకు లోబడి తమ వ్యవహారాలను తామే పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చింది.

ప్రస్తుతం ఫ్రెంచి పరిపాలన క్రింద ఉన్న కామెరూన్ల ప్రాంతానికి స్వాతంత్ర్యం ఇవ్వాలనే కోర్కెను కూడా అరబ్ బలపరచినట్లు రాయిటర్ వార్తాసంస్థ తెలుపుతోంది.

టి. ఎస్. ఎల్. సి. పరీక్షలు

హైదరాబాదు, సెప్టెంబరు 9: ఈ సంవత్సరంలో జరిగిన టి. ఎస్. ఎల్. సి. పరీక్షలకు (ఒక సంవత్సరం సెకండరీ (గ్రేడ్ కోర్సు) హాజరైన అభ్యర్థుల ధృవపత్రాలను, ఆయా ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలల అధికారులకు పంపామని ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యదర్శి ప్రకటించారు.

పై పరీక్షలలో తప్పిన అభ్యర్థులు, ఆయా ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలల అధికారులనుండా ఈనెల 80 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలనీ పరీక్షీకరుసుం 25 వ తేదీలోగా ప్రభుత్వ ఖజానాకు చెలించాలనీ ఆయన వివరించారు. పనాపరి తమ కార్యాలయానికి పంపే దరఖాస్తులను పుచ్చుకోమని ఆయన స్పష్టం చేశారు.



మాజ్జ దీపములు

ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును

నియమింపబడిన డీలర్లు:

1. నాళం రాజారావు, ఎలెక్ట్రికల్ డీలర్, రాజమండ్రి.
2. మోటార్ & జనరల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్. బొబ్బిలి.
3. గాంధీ మిల్లు స్టోర్సు, విజయనగరం.

హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలకుసహాయంనిలుపుదల

ప్రభుత్వ ఉత్తర్వును రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, సెప్టెంబరు 9: చిత్తూరులోని జ్యోతి రామలింగం అమ్మాళ్ మేడ్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుకు గుర్తింపును, సహాయమును ఉపసంహరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా విద్యాధికారి జారీ చేసిన వుత్తర్వులను ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యా॥ ఉమా మహేశ్వరక రద్దు చేశారు.

పాఠశాల తిరవున వచ్చిన రిట్ దరఖాస్తును దాఖలు చేసుకొని నిబంధనలనుసరించి ప్రభుత్వానికీ పరిగణనను, సహాయమును ఉపసంహరించే అనిర్వదనీయ అధికారం లేదనికూడా న్యాయమూర్తి చెప్పారు.

యాజమాన్యంలో లోపాలు వున్నాయని చెప్పి 1954 లో ఈ పాఠశాలకు పరిగణనను, సహాయమును ప్రభుత్వం ఉపసంహరించి వున్నారు.

"జిల్లా విద్యాధికారి చలాయించిన అధికారం పరిపాలనా సంబంధమైనదిగాక న్యాయమైనదికూడా అయివుంది. నిబంధనలు 26 నుండి 28 (బి) ననుసరించి గుర్తింపును ఉపసంహరించేముందు సంస్థ యాజమాన్యమునకు నోటీసు ఇవ్వాలి. చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా, కారణాలను తెలుపకుండా చర్య తీసుకుంటే నిబంధనలకు క్రింది డివిజనల్ ఇన్‌స్పెక్టరుకు వున్న అప్పీలు అధికారం నిరుపయోగం అవుతుంది" అని న్యాయమూర్తి చెప్పారు.

అంతేగాక జిల్లా విద్యాధికారి స్వయంగా గాకుండా విద్యాశాఖ డైరెక్టరు ఆదేశం ననుసరించి వుత్తర్వు జారీ చేయటం నిబంధనలకు వ్యతిరేకం గనుక ఆ వుత్తర్వు రద్దు చేస్తున్నట్లు కూడా న్యాయమూర్తి చెప్పారు. ఖర్చులతో దరఖాస్తును మంజూరు చేశారు.

పామరరంజితం మనోరమ్యం వస్త్రాలు



అందానికి అందమిచ్చేవి అశోకా వస్త్రాలు. అవును: దీనిలో ఆశ్చర్యపడవలసిన దేమీ లేదు. పువ్వుం పలె మృదువుగా వుంది. అనేక రంగురంగుల పుష్పాలు ముద్రించబడి. మనోరమ్యంగను వుండే వస్త్రాలు చిరకాలం మనగలవు. రంగు ఎంతమాత్రం తరగదు.

అనేక కొత్తకొత్త రకాలు. కనుల కింపైన రంగులు. ఉతికినా కుంగని కాన్‌ఫొర్టైబిల్ వస్త్రాలు; బుష్ షర్టులకోసం ప్రత్యేకంగా తయారు చేయబడిన వస్త్రాలు; కాన్‌

గంటల పంచాంగం

విలంబనామసం॥నిజశ్రావణము॥త్రియోదశి 1958 సం॥ సెప్టెంబరు 11 గురువారము॥ త్రయోదశి 28-45 అర్రే 21-44 సర్యం 11-16 ల 12-46 కు.
బహుళ చతుర్థశి సెప్టెంబరు శుక్రవారము॥ చతుర్థశి సెప్టెంబరు 12 శుక్రవారము॥ చతుర్థశి 20-48 శుభ 19-36 సర్యం 8-40 ల 10-8 కు, సర్యం రా 2-46 ల 4-12 కు.

ఆంధ్రపత్రిక

ఒక రేయని యొకరించిన
కరకర యత్రియను తన మనంబున కగు అ
కొంతకు నని పేయుకునికి
కరాతులను కరమదర్శనకమం కెల్లన్
(మహాభారతము)

విలంబనామసం॥నిజశ్రావణము॥త్రియోదశి
గురువారం

వార్తా సమాలోచనలు

దూరప్రాచ్య సమస్యలపై రాయబారుల స్థాయిలో అమెరికా, చైనాల మధ్య సంప్రతింపులు ఎప్పుడు ప్రారంభం అవుతవో ఇంకా చెల్లడి కాలేదు. అమెరికా మాత్రం ఫార్మోజా ప్రాంతంలో సైనిక దళాలను ఎక్కువచేస్తూనే వున్నది. ఫార్మోజానే గాక, ఫార్మోజా పరంగా వున్న దీవులనుకూడా పికింగ్ ప్రభుత్వవశం కాకుండా కాపాడ్డానికి అమెరికా చర్యలు తీసుకుంటూనే వున్నది. చైనా 'ప్రాంతీయ సముద్రం' గురించి ప్రకటించిన నిర్ణయాన్ని అమెరికా పాటించడంలేదు. సముద్ర తీరానికి 12 మైళ్ళలోపున విదేశీ నౌకలు పికింగ్ ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రయాణం చేయడానికి వీలులేదు. ఐస్లాండు ప్రభుత్వంకూడా ఇదే ప్రకారం ప్రకటించి వుండగా బ్రిటన్ ఈ నిర్ణయాన్ని పాటించలేదు. కాగా యుద్ధ నౌకల సహాయంతో ఈ నిర్ణయాన్ని ధిక్కరించడంకూడా జరిగింది. చైనా నిర్ణయానికి విరుద్ధంగా అమెరికా నౌకలు కుమింటాంగ్ నౌకలకు రక్షణ నిస్తూ వున్నప్పటికీ పికింగ్ ప్రభుత్వం ఇంతవరకూ ప్రతీకారచర్యలను తీసుకొనలేదు. అంతమాత్రాన చైనా అమెరికా చర్యలను ఉపేక్షించినదని భావించడానికి లేదు.

ఫార్మోజా, క్విమాయ్, మటూస్, పిస్కెడోర్స్ మొదలైన చైనా దీవుల వ్యవహారాన్ని ఐక్యరాజ్యసమితి పరిశీలించాలని రష్యా ప్రధాన మంత్రి శ్రీ కృష్చేవ్ అమెరికా అధ్యక్షునకు వ్రాసిన లేఖలో సూచించారు. అంతే కాదు. చైనాపై దురాక్రమణ జరిగేపక్షంలో ఆ దురాక్రమణ సోవియట్ రష్యాపై జరిగినట్లే భావించి దురాక్రమణను ప్రతిఘటించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకొనవలసి వుంటుందని శ్రీ కృష్చేవ్ మరొకసారి హెచ్చరించారు. అమెరికాకూడా ఫార్మోజా విషయంలో పికింగ్ ప్రభుత్వానికి ఇదే విధమైన హెచ్చరిక చేసింది. ఈ హెచ్చరికలకు చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌ ఎన్ లై సమాధానము ఆందోళనకరంగా వున్నది. ఫార్మోజా, ఇతర చైనా దీవుల విముక్తికి పికింగ్ ప్రభుత్వం తగిన పద్ధతులలో ప్రయత్నిస్తూనే వుంటుందని శ్రీ చౌ ఎన్ లై ప్రకటించారు. ఏ పరిస్థితులలో సూపికింగ్ ప్రభుత్వం ఈ దీవుల వ్యవహారంలో విదేశీ జోక్యాన్ని సహించదని చైనా ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "ఫార్మోజా, పిస్కోడోర్స్ చైనాకు చెందినవే. ప్రస్తుతం విదేశీ సేనలు వీటిని ఆక్రమించుకొనియున్నవి. విదేశీ సేనల ఆక్రమణను అంతమొందించి, ఈ ప్రాంతంపై చైనా అధికారాన్ని నెలకొల్పడానికి జరగే ప్రయత్నాలను సామ్రాజ్య విస్తరణ కృషిగా వర్ణించడం సమంజసంకాదు." అని చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌఎన్ లై ఖచ్చితంగా ప్రకటించారు.

వార్తా సంప్రతింపులు ప్రారంభమైతే, ఈవాతావరణంలోనే ప్రారంభం కావలసి వుంటుంది. రాజీకి అంతగా అవకాశం వున్నట్లు కన్పించదు. చైనాఅధ్యక్షుడు మావ్ సేటుంగ్ మాత్రం వార్తా సమాలోచనలు ఫలించవచ్చునని ఆశిస్తున్నారు. అమెరికా విదేశాంగ శాఖా కార్యదర్శి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ కూడా పికింగ్ ప్రభుత్వం సైనిక చర్యలను మనస్ఫూర్తిగా విసర్జించితే రాయబారాల ద్వారా అనేక విషయాలపైనమాధానాన్ని సాధించవచ్చునని సూచించారు. అమెరికా సూచనకు చైనా ప్రభుత్వ సమాధానం ఇంతవరకూ వెల్లడి కాలేదు. సోవియట్ రష్యా ప్రతిపాదనలకు అమెరికా ప్రత్యుత్తరం కూడా వెల్లడి కాలేదు. వార్తా సంప్రతింపుల పర్యవసానం ఎలావున్నా, సంప్రతింపులు ప్రారంభం కావడం అత్యంత వాంఛనీయం.

వ్యోమంలో రేడియం శక్తివలయం

అంతరిక్ష యాత్రలకు అడ్డంరాదు

జెనీవా, సెప్టెంబరు 9: వ్యోమంలో వున్న రేడియోశక్తి వలయంవల్ల, అంతరిక్ష యాత్రికులకు అవరోధం ఏమీ వుండదన్న భావాన్ని రష్యా శాస్త్రజ్ఞులు, బ్రిటిషుశాస్త్రజ్ఞులు వ్యక్తం చేస్తున్నారు.

భూమికి 700 మైళ్ళ యెత్తున వ్యోమదేశంలో రేడియం శక్తివలయం వున్నదని, అది ఈ అంతరిక్ష యాత్రలకు అడ్డుపడవచ్చునని కొందరు కొందరు శాస్త్రజ్ఞులు సిద్ధాంతీకరించారు. ఆ సిద్ధాంతాన్ని నేడు రష్యా శాస్త్రజ్ఞుడు డా॥ వి. పెట్సుకోవ్, బ్రిటిషు శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ పవల్ లు పూర్వపక్షం చేశారు. అంతర్గ్రహ యాత్రలను గురించి ఇంతవరకు తెలుసున్న సమాచారాన్ని బట్టి, ఈ యాత్రలకు, ఈ రేడియం శక్తివలయం అడ్డురాదనేఅనిపిస్తోంది అని ప్రొఫెసర్ పవల్ అన్నారు.

అంతరిక్ష యాత్రలలో ఈ వలయంవల్ల ప్రమాదం వున్నట్లు కన్పించడంలేదుగాని, దీన్ని మరింత ఇంకా పరీక్షలు జరగడం అవసరం అని డా॥ పెట్సుకోవ్ అన్నారు.

భారత్-పోలండుల మధ్య వాణిజ్యం

ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: పోలండు, భారతదేశాల మధ్య జరుగుతున్న వ్యాపారంలో విదేశీద్రవ్యపు చిక్కులను గురించి, వాణిజ్య పరిశీలనను గురించి రెండు రోజులుగా ఇక్కడి చర్చలు జరుగుతున్నాయి.

ఈ సమావేశములలో పోలండు తరఫున, అధికం విదేశ వ్యాపారశాఖ ఉపమంత్రి శ్రీ ఖురాకిన్ పాల్గొన్నారు. భారతదేశం తరఫున వాణిజ్యశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ రెండుదేశాల మధ్య సాగుతున్న వ్యాపారంలో కన్పిస్తున్న అసమస్థితిని తొలగించడానికి తగు చర్యలకు అవలంబించడానికి, రెండుశాఖల ప్రతినిధులు అంగీకరించారు.

పాక్ మమగడకే ప్రమాదకర పరిస్థితి

అమెరికాపై మరీ ఆధారపడ రాదని పార్లమెంటులో విమర్శలు

ఖర్చు తగ్గించి, అప్పుచేయటం మానుకోవాలని ఆర్థికమంత్రి హెచ్చరిక

కరాచీ, సెప్టెంబరు 9: పాకిస్థాన్ ఇప్పటిమాదిరిగానే ఖర్చు పెడుతూ, అప్పులు చేస్తూవుంటేటయితే దివాలా తీస్తుందని ఆర్థికమంత్రి శ్రీ అంజాదల్లీ ఇవ్వాళ హెచ్చరించారు.

పార్లమెంటులో ఆర్థిక వ్యవహారాలపై చర్చను ఉపక్రమిస్తూ, పాకిస్థానుకు ఇవ్వబడుతున్న విదేశీద్రవ్యం విలువ 50 కోట్ల రూపాయలు మాత్రమేనని ఆర్థిక మంత్రి అన్నారు. అధిక మొత్తం ఖర్చు, తక్కువ రాబడి, అవసరమైనంత మేరకు పన్నులపై పన్నులు విధించడం మానుకు పోవటానికి హేతువులని ఆయన వివరించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులకు కారణం పారిశ్రామికాభివృద్ధికి అనుచితమైన ప్రాధాన్యం ఇవ్వటమే కారణమంటూ, భారీ పరిశ్రమలను నెలకొల్పటం వెంటనే నిరమించుకోవాలని ఆయన అన్నారు. రక్షణకు అవుతున్న వ్యయం చాలా ఎక్కువే అయినప్పటికీ, దేశక్షేమం భద్రతదృష్ట్యా అది అవసరమేనన్నారు.

మాజీ ప్రధాని చౌదరీ మహమ్మదల్లీ, పాకిస్థాన్ మరీ అమెరికా సహాయంమీద ఆధారపడుతోందనీ, ఏ కారణం వల్లనైనా అమెరికా ఆ సహాయం చేయటంమానితే పాకిస్థాన్ ఆర్థికవ్యవస్థ ఎత్తుపడిపోతుందనీ అన్నారు. విదేశీ సహాయంమీద అమితంగా ఆధారపడి వుండటం ప్రమాదకరమనీ, పాకిస్థాన్ అంతరంగిక వ్యవహారాలలో అమెరికన్లు జోక్యం కలిగించుకోవటానికి అది అవకాశం కలిగిస్తుందనీ కూడా ఆయన అన్నారు. అమెరికాతో పాకిస్థాన్ సంబంధబాంధవ్యాలు స్నేహం ఆధారంగా వుండజాలవనీ, ఎండు చేతంటే వారికి పాకిస్థాన్ చేయగల సహకారం, ముప్దివాడు తప్పనిసరిగా చేసే సహకారం వంటిదనీ కూడా శ్రీ మహమ్మదల్లీ అన్నారు.

మియా ముంతాజ్ ఖాన్ దౌలతానా అమెరికా చెప్పచేతల్లో ఉండిపోవలసినంతగా పాకిస్థాన్ ఆర్థికపు సహాయాన్ని నమ్ముకొని వున్నదనీ, ఇక రెండేండ్లలో పాకిస్థాన్ ఉండటమో, ఊడటమో తేలిపోయే ప్రమాదస్థితి ఏర్పడిందనీ అన్నారు.

పంజాబ్‌లో గోధుమ నిల్వల జప్తు

ధరల తగ్గింపుకు ప్రభుత్వ చర్య

లూధియానా, సెప్టెంబరు 9: ధరలను తగ్గించే ఉద్దేశ్యంతో పంజాబ్ ప్రభుత్వం లూధియానా, ఫిరోజ్‌పూర్ జిల్లాల్లో 60 లక్షల రూపాయల విలువగల 8 లక్షల 50 వేల టన్నుల గోధుమ నిల్వలను జప్తుచేశారు.

కేంద్ర ఆహారమంత్రితో సంప్రదించి రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ మోహన్ లాల్ ఢిల్లీనుండి తిరిగి రాగానే ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

ఎసుమతికి అనుమతి లభిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ తరప్రజలే వర్తకులు ఈ రెండు జిల్లాల్లో ఈ పదుకును నిల్వ చేశారు. ఈ పదుకును పరిపరచుకోవటానికి ప్రభుత్వం ఆహారశాఖ ఉపకార్యదర్శిని పంపారు ఆయనవారసులు వెంటనే వ్యాధీనం చేసుకున్నారు.

ఈ పదుకును పంజాబ్‌లోని ఇతర భాగాలకు, అవసరమైతే పాకిస్థాన్‌కు పదరపదా తరలించడానికి సిద్ధంగా వున్నారని తెలుస్తోంది.

దేశ సేవకుడైన సాహసి

అస్సాం పోరునికి నూరు రూపాయల బహుమతి

కరీంగంజ్, సెప్టెంబరు 9: గతిమూసం జారపటా గ్రామము పోలీసుల వశం కాకుండా తప్పించటంలో ఒక పోరుడు తోడ్పడ్డాడు. ఆయన పేరు శ్రీ రవీంద్ర జాన్ దత్తా. ఆ సందర్భంలో ఈయన చూపిన సాహసాన్ని మెచ్చుకొని, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ దత్తకు నూరు రూపాయల బహుమతిఇచ్చారు.

పోలీసులు అన్నాట్లు జారపటాను చుట్టుముట్టి, తుపాకీ గుళ్ళవర్షం కురిపిస్తూండగా శ్రీ దత్తా ప్రాణాలకు తెగించి, అతి రహస్యమైన సమాచారం సేకరించి, సరైన సమయంలో అధికారులకు అందజేశారు. అది ఆ గ్రామాన్ని కాపాడటానికి ఎంతో తోడ్పడింది.

రక్షణ ఉత్పత్తుల పురోభివృద్ధి

సిబ్బందికి సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు

రక్షణ ఉత్పత్తులు సవ్యంగా సాగాలంటే పుష్కల శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బంది చాలినంత వుండాలి. యంత్రాలను ఉత్పత్తి చేయడమేగాక వాటి సంరక్షణ, నిర్వహణ, కడు సమర్థవంతంగా కొనసాగడం అతి ముఖ్యం. ఈ సిబ్బంది సాంకేతిక ప్రావీణ్యంపైనే ఉత్పత్తుల పెంపుదల ఆధారపడి వుంది. ఇంతేకాదు, సిబ్బంది శిక్షణ నైపుణ్యం, ఉత్సాహం, హృదయపూర్వకమైన కృషి యిందుకు విశేషంగా తోడ్పడతాయి. ఈ విషయాలలో కడు దిటమైన కృషి భారతదేశంలో క్రమంగా ప్రారంభమైనది.

స్వతంత్ర దేశాలు తమ రక్షణావసరాలకు విదేశాలమీద ఆధారపడకూడన్న విషయాన్ని అందరంగీకరించిన విషయమే. దేశ స్వాతంత్ర్యం రక్షణకు యిది చాలా ముఖ్యం. బ్రిటిషు వారి నుంచి మనకు సంక్రమించిన రక్షణ ఉత్పత్తుల వ్యవస్థ చాలా పరిమితంగా వున్నది. బ్రిటిషు పాలనకింద ఆనాటి భారతసైన్యం అవసరాలకుఉత్పత్తులు పరిమితమై వున్నాయి. స్వాతంత్ర్యం పొంది, తటస్థ దేశంగావున్న భారతదేశం వాటితో సరిపెట్టుకుని కూర్చోడానికి వీలులేదు. ఈ విషయాలన్నింటినీ గుర్తించే, మన సాయుధ బలాలకు అత్యవసరమైన ఆయుధాలను, యితర వస్తువులను ఆధునిక పద్ధతులలో ఉత్పత్తి చేసే సమర్థుడానికి సమర్థులైన వారికి మేధావంతులనూ సమీకరించడం జరిగింది.

దినమతులను తగిలించి విదేశద్రవ్యాన్ని ఆదా చేయడానికి మనకు అవసరమైన ఆయుధ పరికరాలను, సాయుధబలాలకు అవసరమైన యితర వస్తువులను దేశంలోనే వుత్పత్తిచేయడానికి గత సంవత్సరం తీవ్రమైన ఉద్యమం ప్రారంభిమయింది. దానికి తగినట్టుగా మన రక్షణ పరిశ్రమలలోని సిబ్బంది కొత్త ఉత్సాహంతో పనిచేయడం సాగించారు. పది సంవత్సరాల క్రితం రక్షణ ఉత్పత్తులలో పోలిస్తే, యీ పరిశ్రమ పాలుపాలుగా అభివృద్ధి పొందుతున్నదనే చెప్పాలి. ఇట్టి సిబ్బందిని తయారు చేయడానికి శిక్షణ పథకాలు దీర్ఘకాలంగా అమలులో ఉన్నాయి.

ఒకరకం వస్తువులను భారీఎత్తున వుత్పత్తి చేయడమేగాని కొత్త వాటిని ఉత్పత్తి చేయడానికి వీలుగా ఆ పథకాలను రూపొందించలేదు. రక్షణ ఉత్పత్తుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించి, దిగుమతులను తగిలించవలసిన అవసరం ఏర్పడినందున యీ ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను విస్తృతపరచి, ఆధునిక పద్ధతులలో ఉత్పత్తులను పెంపొందించవలసి ఉంది. ఇందుకు నుశిక్షితులైన సాంకేతిక సిబ్బంది కావాలి. హెచ్చు సంఖ్యలో అవసరమైంది. భారతదేశం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నందున, పరిశ్రమలు శరవేగంతో పెంపొందుతున్నందున సాంకేతిక సిబ్బందికి గిరాకీ పెరిగింది.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే యీ విషయాన్ని గుర్తించి యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీకి అనుబంధంగా వృత్తి శిక్షణ పాఠశాలను అంబర్ నాథ్‌లో నెలకొల్పారు. ఇది ప్రాథమ్య దేశాలన్నింటిలోకి అత్యాధునికమైనది. ఆ తరవాతి యీ శిక్షణ ప్రమాణాలను పెంపొందించి దీనిని దురుసుగా నిర్వహించ వలసిన అవసరం ఏర్పడింది. ఈ పథకాలను ఆధునికావసరాలకు తగినట్టుగా సవరించి నిర్వహణ బాధ్యతలను ఆ పాఠశాల ప్రిన్సిపాలుకు అప్పగించారు. రక్షణ పరిశ్రమలకవసరమైన సాంకేతిక సిబ్బందిని తయారు చేయడంలో యీ పాఠశాల ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నది. ప్రాథమిక శిక్షణకు అన్ని అవకాశాలు ఆ పాఠశాలలో ఉన్నాయి. మేలురకం యంత్రాలు, పరికరాలుగలకర్మాగారం కూడ ఆ పాఠశాలకింద వున్నది.

పాలకు సంవత్సరాల క్రిందట మన రెండవ శిక్షణ పథకాన్ని యీపాఠశాలలో ప్రవేశపెట్టారు. ఇంతకు ముందు యీ పాఠశాలలో మూడు సంవత్సరాల శిక్షణపొంది తర్వాత రెండు సంవత్సరాలు యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. ఇప్పుడు శిక్షణార్థులు ప్రాథమిక శిక్షణ కేంద్రాలలో రెండు సంవత్సరాల పరిమితిలో కోర్సును ముగించి, వృత్తి శిక్షణ పాఠశాలలో రెండు, సంవత్సరాలు శిక్షణపొంది అంబర్ నాథ్‌లోని ఆర్డినెన్సు ఫ్యాక్టరీలోగాని యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీలోగాని ఒక సంవత్సరం పనిచేస్తున్నారు. ఈ కొత్త పథకం ప్రకారం శిక్షణపొందుతున్నవారు 1960 నాటికి శిక్షణ పూర్తిచేసారు. హిందూస్థాన్ విమానపనిరాణ్ణాల కేంద్రం అధ్యక్షుడైన ఆ కేంద్రం తిరపున వృత్తి శిక్షణ పాఠశాలలో 1957 లో చేతి వృత్తుల పనివారికి శిక్షణ పథకం అమలు జరిపారు. మొత్తం 800 మందికి రెండు సంవత్సరాల శిక్షణ గరపుతారు. శిక్షణ పొందిన అధ్యాపకులను తయారు చేయడానికి 1956 సెప్టెంబరులో రెండు సంవత్సరాల శిక్షణ పథకం మరొకటి ప్రవేశపెట్టారు. ఈ కోర్సులకు అభ్యర్థులను జనీరంగపోటీ ద్వారా తీసుకుంటున్నారు. శిక్షణ పూర్తయిన వారిని ఫోర్మెన్-రెండవ గ్రేడు-లు గాను మొదటిగ్రేడు సూపర్ వైజర్లుగాను నియమిస్తారు.

అఖిల భారతపోటీ పరీక్షల ద్వారా ఎంచుకున్న విద్యావంతులకు కనుంచి అయిదు సంవత్సరాలు అప్రెంటిస్ శిక్షణకు పథకాలు అమలులో వున్నాయి. ఇవేకాక రాష్ట్రాలలోను ఆయుధోత్పత్తి శిక్షణ పాఠశాలలో ఒక్క కొత్తరకం శిక్షణ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో పని చేసేవారు తీరిక సమయాలలో తమకు వచ్చిన విషయంలో శిక్షణ పొందడానికి యీ పథకం అవకాశం కల్పించింది. ఈ అవకాశాలు యితర శిక్షణ కేంద్రాలకు విస్తరించి చెస్తారు.

అజ్మాయిషీ కార్యకలాపాలకుసమర్థవంతంగా నిర్వహించడానికి ఇండియన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల మొదటి తరగతి ఉద్యోగుల శాఖ ఒకటి వుంది. ఈ ఉద్యోగులకు శిక్షణ యివ్వడానికి ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో కొన్ని పథకాలు అమలులో వున్నాయి.

రక్షణ సంస్థలు తమ అవసరాలను తీర్చుకుంటూ, కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ స్టయి కెండుల పథకం క్రింద ఇంజనీరింగ పట్టభద్రులను ఒకటి రెండు సంవత్సరాల ప్రత్యేక శిక్షణకు పిల్లను ప్రతి సంవత్సరం తీసుకుంటున్నాయి. ఇంజనీరింగ కళాశాలలలోని విద్యార్థులకు ప్రత్యేక ప్రాతిపదికపై స్వల్పకాలిక శిక్షణ పొందడానికి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు.

మూడవ స్పుత్నిక్ అంతరిక్షంలో

యెంతకాలం ఉంటుంది?

కృత్రిమఉపగ్రహాలేగానీ, పదార్థమైన ఉపగ్రహాలేగాని గ్రహాలచుట్టూ వాటి గురుత్వాకర్షణ ప్రభావాన్ననుసరించి (బాహ్యమైన మరొక శక్తి దాని పరిభ్రమణానికి అంతరాయాన్ని కలిగిందనంతకాలం) తిరుగుతూనే ఉంటాయని ఖగోళ విజ్ఞాన సూత్రాలవల్ల మనకు తెలియవస్తుంది.

కృత్రిమ భూ ఉపగ్రహానికి వాతావరణపు ఒరిపిడి ఇలాంటి బాహ్యశక్తిగా పనిచేస్తుంది. ఉపగ్రహం భూమిచుట్టూ యెంతకాలం తిరిగేది దీనిపైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పటివరకూ కృత్రిమ ఉపగ్రహాలు అతి పలచనైన వాతావరణపు పొరల్లోంచి పయనిస్తూ వచ్చాయి. అక్కడి సాంద్రత భూమిమీది సాంద్రతలో జాలు గుణందలకోట్లలో ఒక భాగం ఉంటుంది. భూమికి ఆకాశంనుంచి అతిచేరువుగా వాతావరణపు ఒరిపిడికి తదదరుమీటరో లో రెండు గ్రాముల కంటే మించి ఉండదు. అయినప్పటికీ గూడా ఈ ఒరిపిడికి ఉపగ్రహం యొక్క పరిభ్రమణంపైన తగినంతప్రభావాన్నే కలుగజేస్తుంది. ఆ ప్రభావం వల్ల తే ఉపగ్రహాలు భూమివైపుకు కూలిపోతూ ఉంటాయి.

వాతావరణపు ఒరిపిడి మూలంగా ఉపగ్రహపు పరిభ్రమణశక్తి (ఎనర్జీ) క్రమంగా భంగపడుతూవస్తుంది. తత్ఫలితంగా దానికక్ష్య కుంచుకుపోతూ భూతలానికి చేరువకు వచ్చేస్తుంది. ఇలా చేరువకు వస్తున్నకొద్దీ భూమిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి పట్టే కాలపరిమితికూడా తగ్గిపోతుంది.

కృత్రిమ భూఉపగ్రహాలు వాటి కక్ష్యలో భూమిచుట్టూ తిరిగే పద్ధతిలో ఒక నిశ్చలక్షణం అనుపడుతుంది. భూమిచుట్టూ ఉపగ్రహం తిరిగే కాలపరిమితి దానికక్ష్యయొక్క వ్యాసరేఖపైనఆధారపడి ఉంటుంది. అందువల్ల భూమిచుట్టూ తిరిగే కాలపరిమితి తగ్గుదలను బట్టి కక్ష్యయొక్క కొలతలో వస్తున్న మార్పులనూ, భూతలానికి ఉపగ్రహం యేస్థాయిలో ఉన్నదన్న విషయాన్నీ కొంతవరకు అంచనా వేయవచ్చును.

వాతావరణపు ఒరిపిడి మూలంగా కృత్రిమ ఉపగ్రహపు కక్ష్యయొక్క నిమ్నస్థాయికంటే ఉచ్చస్థాయి త్వరితగతి వేగంతో తగ్గిపోతూ వస్తుంది. తత్ఫలితంగా మొదట్లో అండాకారంలో ఉండేకక్ష్య అంతకంతకూ గుండ్రని ఆకారాన్ని దాల్చుతుంది. వాతావరణపు ఒరిపిడి అధికమవుతూ పోతుంటే ఉపగ్రహం వాతావరణపు దళసరి పొరల్లోకి ప్రవేశించి దగ్గమైపోతుంది. ఉపగ్రహం భూమిచుట్టూ ఒకసారి తిరిగివచ్చే కాలపరిమితి అతి తక్కువ పరిమితికి అనగా 87.6 నిముషాలకు తగ్గి పోయినప్పుడు ఇలా జరుగుతుంది.

ఉపగ్రహం భూమిచుట్టూ యెంతకాలం తిరుగుతూ ఉంటుందన్న విషయం రెండు అంశాలపైన ఆధారపడి ఉంటుంది. వాతావరణపు ఒరిపిడి పరిమాణం అందులో ఒకటి. రెండవది భూమిచుట్టూ ఉపగ్రహం తిరిగి రావడానికి పట్టే కాలపరిమితి. వాతావరణపు ఒరిపిడి ప్రభావం యెంతతక్కువగా ఉంటే, భూమి చుట్టూ తిరిగివచ్చేకాలపరిమితి యెంతయెక్కువగా ఉంటే అంతయెక్కువకాలం కృత్రిమ ఉపగ్రహం భూమి చుట్టూ తిరుగుతూ ఉంటుంది.

ఉపగ్రహం పరిభ్రమణవేగం పెనవడితే వాతావరణపు ఒరిపిడి ప్రభావంతో కక్ష్యయొక్క నిమ్నస్థాయిపైనా, ఉపగ్రహంయొక్క బరువుపైనా ఆధారపడి ఉంటుంది. ఈ దిగువనిచ్చిన సంఖ్యావివరాలు కృత్రిమ ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉండేకాలపరిమితిపైన వాటి కక్ష్యలయొక్క నిమ్నస్థాయిలు యెలాంటిప్రభావాన్ని కలుగజేస్తాయో స్పష్టపరుస్తాయి. ఒక ఉపగ్రహం యొక్క కక్ష్యదాదాపు గుండ్రంగా ఉండి దాని నిమ్నస్థాయి 1,000 కిలోమీటర్లయితులో ఉండినట్లయితే అది భూమి చుట్టూ దాదాపు శాశ్వతంగా అంతరిక్షంలో తిరుగుతూ ఉంటుంది. కక్ష్యయొక్క నిమ్నస్థాయి 500 కిలోమీటర్ల యెత్తున ఉన్నట్లయితే, ఆ కృత్రిమ ఉపగ్రహం బరువునుబట్టి అది అంతరిక్షంలో రెండు మొదలుకొని యేడు సంవత్సరాలవరకు ఉంటుంది. ఉపగ్రహం కక్ష్యనిమ్నస్థాయి 160 కిలోమీటర్ల యెత్తుకు ఉన్నట్లయితే అది భూమిచుట్టూ ఒక పర్యాయం తిరిగివచ్చి పడిపోతుంది.

ఉపగ్రహపు భారం అంత ముఖ్యమైన విషయంకాదు. దాని రూపాన్ననుసరించి యెక్కువకాలం అంతరిక్షంలో ఉండేటట్లుగా చేయవచ్చును.

ఈ విషయాలపైన ఆధారపడి ప్రథమ ద్వితీయ ఉపగ్రహాలు అంతకాలం అంతరిక్షంలో ఉంటూ భూమిచుట్టూ తిరిగాయి.

మొదటి కృత్రిమ ఉపగ్రహమూ, దాని వాహక రాకెట్టూ కక్ష్యలో ప్రవేశమయినప్పుడు వాటి నిమ్నస్థాయి భూమిచుట్టూ తిరిగివచ్చే కాలపరిమితి ఒకదినంగా ఉంటూ వచ్చాయి, కాని వాటి బరువులలోని తేడాల మూలంగా ఇరవైకాలాలు గంటల్లోనే అవి భూమిచుట్టూ తిరిగి వచ్చే కాలపరిమితులలో తేడా యేర్పడింది. అందువల్లనే మొదటి కృత్రిమ ఉపగ్రహం అంతరిక్షంలో 94 రోజులపాటు ఉండగా దాని వాహక రాకెట్ 60 రోజులమాత్రమే ఉన్నది.

కాని రెండవ కృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ 168 రోజులు తిరిగింది. భూమిచుట్టూ ఒకసారి తిరిగి రావడానికి రెండవ కృత్రిమఉపగ్రహం 108.7 నిముషాలు, అనగా మొదటి కృత్రిమ ఉపగ్రహం కంటే 7.5 నిముషాలు యెక్కువకాలాన్ని తీసుకొంటూ ఉండడం వల్లనే అది అంత యెక్కువ కాలం అంతరిక్షంలో ఉండగలిగింది.

మూడవ కృత్రిమ ఉపగ్రహం దాదాపు మొదటి రెండు కృత్రిమ ఉపగ్రహాల కక్ష్యల నిమ్నస్థాయిలు కలిసి వంతటి నిమ్న స్థాయిగల కక్ష్యలో పనిచేసింది. కాని ప్రారంభంలో అది భూమిచుట్టూ తిరిగి వస్తూండేసరికి భూమిచుట్టూ తిరిగివచ్చే కాలపరిమితి మాత్రం 106 నిముషాలే. ఈ కృత్రిమ ఉపగ్రహం యొక్క కక్ష్యరోక విశిష్టత దానియొక్క భారం, భారం యొక్కువ కావడంవల్ల అది భూమిచుట్టూ తిరిగివచ్చే కాలపరిమితి రెండవ కృత్రిమ ఉపగ్రహం విషయంలో కంటే యెక్కువకంతో తగుతూ వస్తుంది. మూడవ కృత్రిమ ఉపగ్రహం భూమిచుట్టూ 500 దినాలకు (ఒక సంవత్సరాలకు) తక్కువగాకుండా తిరుగుతుందనీ, దాని వాహకరాకెట్టు దాదాపు ఆరుమాసాల పాటు తిరుగుతుందనీ మొదటే అందరాలవల్ల తెలియవస్తుంది.

పడవలు ఢీకొని 13 మంది మృతి

కళ్యాణినదిలో దుస్సంఘటన

బారాబంకీ, సెప్టెంబరు 9: క్రిందటి ఆదివారంనాడు, కళ్యాణి నదిలో రెండు పడవలు ఢీకొన్న ఫలితంగా యిద్దరు స్త్రీలు, 11 మంది పిలలు మునిగిపోయారని, అధికారవర్గాలు యిక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది. రామ్ సాహీ ఘాట్ తాలూకాలోని మాలై అనే గ్రామం వద్ద యీ దుస్సంఘటన సంభవించింది.

25 మందిని ఎక్కించదలచిన పడవలో 50 మంది ప్రయాణం చేస్తూ ఉన్నారనీ, యీ పడవ, నదీ ప్రవాహం దాటేసరికి, అవతల గట్టునుంచి ఎదురుగా వస్తున్న మరొక ఖాళీ పడవతో గ్రుద్దుకొని తలక్రిందులైందనీ యీ దుర్ఘటన జరిగిన ప్రాంతానికిదగ్గిరగా చూచిన రామ్‌సాహీఘాట్ పోలీసు డివిజనల్ మేజస్ట్రేటు తెలియజేశారు. ఈ పడవలో ఉన్న వారిలో దాదాపు 20 మంది, రెండవ పడవను పట్టుకొని బ్రతికి బయటపడ్డారు. మరో పదిహేను ఇరవై మంది దాకా ఒడ్డుకు యీదుకొని పోయారు.

నదిలో రమారమి మేర గాలించగా ఒక స్త్రీ శవము, మరో పసిపిల్ల శవము దొరికాయి.

ఈ రెండు పడవలకు చెందిన కలుగురిపై అభియోగం నమోదు చేశారు.

సంపాదకుపకు లేఖలు

కరాచీపూడి నాట్యంపట్ల అభిప్రాయం

ఆర్యా! ఢిల్లీ నాట్య సదస్సులో చేసిన నిర్ణయాలు సన్న సన్నగా మారుతున్నట్టు, వాటిని విరు ఇప్పుడేగుర్తించినట్టు, శ్రీ విప్సా అప్పారావుగారు ఇటీవల గుంటూరులో జరిగిన సభలో ఒక కొత్త విషయం చెప్పారు. అసలు ఢిల్లీలో జరిగిన తతంగం, అకాడమీ ప్రచురించిన బులెటిన్, వారుచేసిన పత్రికా ప్రకటన, తెలియనివారికి ఇది ముద్దట కలిగిస్తూంది.

నాట్యసదస్సు ఢిల్లీలో జరిగి యిప్పటాదాపు ఆరు నెలలు అయింది. అంటే అరునెలల క్రితమే మన నాట్యాటికి అన్యాయం జరిగింది. ఈ అన్యాయాన్ని పరిహరిద్దామని గడచిన నాలుగు నెలల నుంచి తెలుగుదేశంలో పత్రికాముఖంగా ఆలజడి జరుగుతూంది. ఆంధ్రుల నాట్యానికి ఢిల్లీలో జరిగిన అన్యాయాన్ని యిప్పుడు అందరూ అంగీకరించారు. అక్కడ జరిగిన యథార్థవిషయాలు తెలుసుకుని వీరిని పలువురు పత్రికాముఖంగా ప్రశ్నించారు. కాని వీరు మౌనం వహించారు. ఆంధ్రుల నాట్యానికి జరిగిన అన్యాయాన్ని ఎలా తొలగించాలనే జిజ్ఞాస ఆంధ్ర అకాడమీ అధికార వర్గాలలో కూడా యిప్పుడు బయలుదేరింది. దీనిని పురస్కరించుకుని రాజధానిలో ఆంధ్ర అకాడమీ అధికారికంగా ఒక ప్రత్యేక నాట్యసదస్సును జరుపనున్నట్టు తెలుస్తూంది. వీరు యిప్పుడు ఏదో ఒక కొ

రాయబారుల స్థాయిలో ఫార్మోజాపై చర్చలు

తిరిగి ప్రారంభించమని చైనాకు అమెరికా విజ్ఞప్తి

అమెరికాజోక్యంచైనాసహించదనిచెప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 9: ఫార్మోజా పరిస్థితి గురించి రాయబారులస్థాయిలో తనతో తిరిగి చర్చలు ప్రారంభించమని అమెరికా అధికారరీత్యా చైనాను కోరినట్లు విదేశాంగ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు ప్రకటించారు.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై క్రిందటి శనివారం ఈ సందర్భంలో చేసిన సూచనను అంగీకరించి, చర్చలు తిరిగి ప్రారంభించడానికి అమెరికా సంసిద్ధంగా వున్నట్లు తెలియపరచుతూ వార్సాలోని చైనా రాయబార కార్యాలయానికి ఒక సందేశం పంపినట్లు శ్రీ డల్లెస్ పత్రికా విలేకరులతో గోష్ఠిలో చెప్పారు.

"శాంతిరక్షణకు మరొకసారి ప్రయత్నించే సంకల్పంతో" అమెరికా రాయబారుల స్థాయిలో సంభాషణలు పునఃప్రారంభించడానికి చైనా సిద్ధంగా ఉన్నదని శ్రీ చౌ వెల్లడిచేశారు. 1955 ఆగస్టులో ప్రారంభమైన ఈ సంభాషణలను క్రిందటి ఏడాది డిసెంబరులో విరమించడం జరిగినది.

పరిణామాలు విస్తృతంచేసే లక్ష్యం కొరకు బలం ప్రయోగించకుండా ఉండడానికి చైనా కనుక తన హామీ ఇచ్చినట్లయితే ఫార్మోజా పరిసరి చక్కబడడానికి దోహదం లభిస్తుందని శ్రీ డల్లెస్ చెప్పారు.

రాయబారులద్వారా సమాధాన పడడానికి చాలానే అవకాశం వున్నదని శ్రీ డల్లెస్ అన్నారు. కాని ఈ విషయంలో అమెరికా అనవలం విస్తున్న వైఖరి విపరీతమైనదానికి ఆయన నిరాకరించారు.

చైనా తన వైఖరి వెల్లడిచేయని కారణంచేత అమెరికా వైఖరిగురించి చెప్పడానికి వీలులేదని శ్రీ డల్లెస్ అన్నారు.

చైనాప్రజల హక్కు

హాంకాంగ్, సెప్టెంబరు 9: "తమకు చెందిన భూభాగాన్ని ఉచితమైన పద్ధతులలో తన మార్గాలన్నీ అనుసరించి విముక్తంచేసే హక్కు చైనా ప్రజలకు వున్నది. ఈ విషయంలో విదేశాల జోక్యాన్ని చైనా ప్రజలు సహించరు" అని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై ఈ వేళ పెకింగులో చెప్పారు.

ఉత్తరకొరియా రాయబార కార్యాలయంలో జరిగిన విందులో శ్రీ చౌ ఇంకా ఇలా చెప్పారు: "చైనా ప్రజలు సృష్టించాయంటో అవలంబించిన వైఖరి ఇది ఇతరులు ఎంత కవ్వించినా తెదరించినా ఈ నిర్ణయానికి తిరుగులేదు.

"చైనా తీర ప్రాంతపు దీవులపై కూడా దురాక్రమణకు పూనుకోవలసని జహీరంగంగా చెబుతూ అమెరికా ప్రభుత్వం ఫార్మోజా ప్రాంతంలో పెద్ద ఎత్తున సాయుధ బలాలను సమీకరిస్తున్నది.

"చైనా ప్రజలు తమకు చెందిన ప్రాంతాన్ని విముక్తం చేయడానికి పూనుకొంటే పరిహారులు విస్తృతం చేయడానికి చైనా బలం ప్రయోగిస్తున్నదని అమెరికా చెప్పడం అసంబద్ధంగా ఉన్నది.

"ఫార్మోజా, పెస్కాడోరెస్ ద్వీపాలు, తీరప్రాంతములోనికివూయ్ మటుట్సా మున్నగు ద్వీపాలు కూడా చైనాకు చెందినవేనని ప్రపంచమే హృదయములు అయిన వారందరు గుర్తిస్తున్నారు.

"బలం ప్రయోగించి చైనా ప్రాంతాన్ని ఆక్రమించిన వారు, చైనా ప్రాంతంపై దాడి జరిపి ఆక్రమించుకొనడానికి ప్రయత్నిస్తున్నవారు అమెరికన్ సామ్రాజ్యవాదులేకాని మరి ఎవరూ కారు.

"అమెరికన్ సామ్రాజ్యవాదులే ఇతర ప్రాంతాలను బలపరుచుకొనే లక్ష్యంతో ప్రపంచంలో అంతటా అనేక దేశాల్లో తమ సేనలను నిలిపి ఉంచారు.

"సువిశాలమైన ఆసియా ఆఫ్రికా యూరోపు ఖండాలలోని ప్రజలు ఈ వాదు మించిన కోపంతో "అమెరికన్ సైన్యాలు వెనక్కుగాలని నినాదాలు చేస్తున్నారు.

"దక్షిణ కొరియా అధ్యక్షుడు శ్రీ సింగ్మన్‌రీ ఉత్తర కొరియాపై దాడికి సైన్యాలను పంపాలని చెబుతున్నారు.

చైనా తన తంతటతానుగా ఉత్తరకొరియా నుంచి సైన్యాలను ఉపసంహరించి పంత్ మాత్రాన కొరియా ప్రజలపట్ల తనకు ఉన్న బాధ్యతను చైనా విడిచిపెట్టినట్లు భావించ వద్దని సింగ్మన్‌రీ ముసాను హెచ్చరిస్తున్నాము.

"సింగ్మన్‌రీ ముసా తిరిగి దాడికి పూనుకొనడానికి సాహసిస్తే ఇదివరకటికన్నా పెద్దదెబ్బతింటారు. నాశనమవుతారు. మా యీ హెచ్చరిక సింగ్మన్‌రీ ముసాకు యజమానులు అయిన అమెరికన్ సామ్రాజ్యవాదులకు కూడా వర్తిస్తుంది."

ప్రాంతీయ సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు

కొరియాకు అనుకూలంగానికి వచ్చిన 12 మైళ్ళ పరిమితిని పాటించకుండా అమెరికా తన యుద్ధనౌకలను చైనా ప్రాంతీయసముద్రానికి పంపి, 'చైనాను కవ్వించడానికి తిరిగి సైనిక చర్యలు జరిపినదని పత్రచైనా వార్తాసంస్థ నిన్న ప్రకటించినది. అమెరికన్ యుద్ధనౌకలు సెప్టెంబరు 7, 8 తేదీలలో చైనా ప్రాంతీయసముద్రంలో ప్రవేశించినవి.

ఈ చర్యలకు అమెరికా పూర్తిగా బాధ్యత వహించాలని, ఇది నిస్సందేహమని పత్రచైనా వార్తా సంస్థ హెచ్చరించినది.

చైనా భూభాగం లో అమోయ్ ప్రాంతంలోని గ్రామముపై క్యోమింటాంగ్ కతిమ్మిదళాలు క్రిందటి శనివారం జరిపిన కాల్పులకు గురి అయి 11 మంది మృతిచెందారు.

చైనా శతఘ్నికాల్పులు

తైపే(ఫార్మోజా), సెప్టెంబరు 10: చైనా తీర ప్రాంతములోని కతిమ్మిదళాలు నిన్న అర్ధరాత్రివేళ క్యోమూయ్ ద్వీపాలపైకిరిగి కాల్పులు ప్రారంభించినట్లుక్యోమింటాంగ్ రక్షణశాఖ ప్రకటించినది.

క్యోమింటాంగ్ ప్రభుత్వం ఆద్వీపాలకు విమానాలలో సరఫరాలు ప్రారంభించినట్లు వార్తలు వచ్చినవి. వాటిని విమానబలం ప్రతిదిధి ఖండించారు.

అమెరికన్ యుద్ధనౌకల రక్షణక్రింద క్యోమింటాంగ్ నౌకాదళం గత రాత్రి క్యోమూయ్ ద్వీపాలకు వెళ్ళినట్లు తెలుస్తున్నది. ఆ ద్వీపాలకు సరఫరాలు అందజేయడానికి వెళ్ళిన జాటలగన నౌకాదళం ఇది.

ప్రాంతీయ సముద్రం: రష్యా పరిగణన

మాస్కో, సెప్టెంబరు, 9: ప్రాంతీయ సముద్ర పరిమితిని 12 మైళ్ళకు పొడిగించడానికి క్రిందటి మంగళవారం చైనా జరిపిన నిర్ణయాన్ని రష్యా "పూర్తిగా పాటించదగినది"ని పోలిటోట్ ప్రభుత్వం ఈ వేళ ప్రకటించినది.

సూతన పరిమితిని పోలిటోట్ ప్రభుత్వం గుర్తించినదని తెలియపరచుతూ చైనాకు ఒక సందేశం పంపినట్లు, దానిని పెకింగులోని పోలిటోట్ ఛార్జీ డీ అఫైర్స్ శ్రీ ఎస్. అంటాసోవ్ చైనా ప్రభుత్వానికి అందజేశారని పోలిటోట్ వార్తాసంస్థ 'టాస్' వెల్లడిచేసినది.

ఆ లేఖలో ఇంకా ఇలా ఉన్నది.: "చైనా పీపుల్స్ రిపబ్లిక్ నిర్ణయం చైనా భూభాగానికి, ఫార్మోజాకు, పరిసర ద్వీపాలకు, తీరప్రాంతపు దీవులకుకూడా వర్తిస్తుందని సోవియట్ యూనియన్ తెలుసుకొన్నది.

"సూతన పరిమితిని పాటించమని పోలిటోట్ నౌకా సంస్థలన్నింటిని ఆదేశించడం జరిగినది."

"ప్రాంతీయ సముద్ర పరిమితిని 12 మైళ్ళకు పొడిగించడానికి బిస్ లాండ్ ప్రభుత్వం జరిపిన నిర్ణయాన్ని కూడా రష్యా గుర్తించినది.

సమితిలో చర్చ

న్యూయార్కు, సెప్టెంబరు 9: విశ్వరాజ్యసమితి సర్వసభ్య సమావేశం చర్చనీయాంశాలలో ఫార్మోజా పరిస్థితి చర్చించడానికి పోలిటోట్ యూనియన్ త్వరలో తీసే పూనుకొనవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పోలిటోట్ ప్రధాని శ్రీ కృష్ణేవ్ నిన్న అమెరికా అధ్యక్షునికి పంపిన లేఖ దీనికి ఆధారం.

అత్యవసరమైన విషయమని అభిప్రాయ పడేపక్షంలో ఈ పరిస్థితిని గురించి చర్చించడానికి భద్రతామండలి సమావేశం కావాలని రష్యా కోరవచ్చు. కాని మండలిలో క్యోమింటాంగ్ చైనాకు వీటోహక్కు ఉన్నకారణం చేత మండలి సమావేశం ఏర్పాటు చేయడానికి రష్యాకోరే అవకాశం అంతగా లేదని పరిశీలకులు చెబుతున్నారు.

"సమితిలో చైనా ప్రాతినిధ్యం" సమస్య ఇదివరకే సర్వసభ్య సమావేశం శాశ్వతరీతి చర్చనీయాంశాల పట్టికలో ఉన్నది. భారతదేశం కోరికపై ఈ అంశాన్ని చేర్చారు. 1956 లోను, 1957 లోను కూడా ఈ సమస్యను చర్చనీయాంశాల పట్టికలో చేర్చమని భారతదేశం కోరినది. కాని ప్రతి సందర్భంలోను దానిని చేర్చరాదని సారాత్యసంఘం నిర్ణయించడం, ఆ నిర్ణయాన్ని సర్వసభ్య సమావేశం ఆమోదించడం జరిగినది.

ఇది చాలావరకు బ్రిటన్ వైఖరిపై ఆధారపడి ఉన్నది. సమితిలో చైనాను చేర్చుకొనే ప్రతిపాదనను బ్రిటన్ బలపరిచితే చాలా దేశాలు బ్రిటన్‌ను అనుసరించి దానిని సమర్థించ గలవు.

కాంబోడియా ప్రధాని వ్యాఖ్య

హాంకాంగ్, సెప్టెంబరు 9:— క్యోమింటాంగు అధీనంలోని తీర ప్రాంతపు ద్వీపాలన్నీ—క్యోమూయ్, మట్సూ — వశపరచుకొన దానికి చైనా బలం ప్రయోగిస్తుందని విశ్వసిస్తున్నట్లు ఇటీవల పెకింగ్ దర్శించిన కాంబోడియా ప్రధాని నరోదమ్ సిహనూక్ రాకుమారుడు నేడు ఇక్కడ చెప్పారు.

అయితే ఫార్మోజా సమస్యను రాయబారాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి చైనా అంగీకరిస్తుందని కూడా ఆయన అన్నారు.

చైనా నాయకులతో జరిపిన చర్చల వల్ల తనకు ఆలాంటి అభిప్రాయం ప్రాయం కలిగినట్లు ఆయన చెప్పారు.

తాయిలాండ్ మంత్రి వ్యాఖ్య

కలకత్తా, సెప్టెంబరు 9: అమెరికా ఏడవ నౌకాబలం చైనా ఆర్థికస్థితిని దెబ్బతీసినట్లుగా చైనా అంతరిగిక వ్యవహారాలలో కలుగచేసుకొనడం లేదని తాయిలాండు విదేశాంగమంత్రి వాన్ వైథాయకన్ రాకుమారుడు నేడు చెప్పారు.

సమితి సర్వసభ్య సమావేశంలో పాలనదానికి న్యూయార్కుకు వచ్చుతూ ఆయన ఇక్కడికి వచ్చారు.

దూరప్రాచ్య పరిస్థితిగురించి అమెరికా చైనా దేశాలు రాయబారుల స్థాయిలో చర్చలు ప్రారంభించడం మంచిదే కుదురుచేశగా ఉన్నదని ఆయన అన్నారు.

ఓటరుగా చేరటానికి గడువు

మార్చినుండి జనవరికి మార్చాలని యోచన

త్రివేంద్రం, సెప్టెంబరు 9: ఓటరుగా నమోదుఅవుటకు నిర్ణయించిన అర్హతా తేదీని మార్చి ఒకటవ తేదీనుండి జనవరి ఒకటవ తేదీకి మారుస్తున్నారు.

ఇందు నిమిత్తం ఎన్నికల సంఘం ప్రజాప్రాతినిధ్యపు చట్టమునకు సవరణను ప్రతిపాదించారనీ, ఈ మార్పునకు ఎన్నికల జాబితాల తయారీ కార్యక్రమాన్ని సంవత్సరారంభంలో నే ప్రారంభించుటకు వీలుగా పరిపాలనా సౌకర్యంకోసం చేయదలచినట్లు భారత ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం చెప్పారు.

శ్రీ సుందరం నిన్న కేరళ రాష్ట్రంలో ఓటర్ల జాబితాల తయారీని పరిశీలించే నిమిత్తం ఇక్కడికి వచ్చారు.

ఎన్నికల మార్పింగ్ విధానం బాగా నేవుందనీ అందువలన చెలనిట్ట ప్రమాణం చాలా తగుతో ందని పత్రికా ప్రతినిధులతో శ్రీ సుందరం చెప్పారు.

"ఇటీవల భువనేశ్వర్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో చెల్లని ఓటుపంఖ్య బాగా తగ్గింది. 0.7% మాత్రమే వున్నాయి. బాలెటుపత్రాల దుర్వినియోగ ఫిర్యాదులు దాదాపు లేకలేవు. ఇది అనుభవరీతి చూడతగిన యోగ్యమైనపద్ధతి" అనికూడా ఎన్నికల కమిషనర్ అన్నారు.

"కేరళలో ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేర్చాలంటూ క్లయిములు అపూర్వంగా వస్తున్నాయి. 50 వేలమంది ఓటర్లువున్న నియోజకవర్గంలో క్లయిములసంఖ్య నాలుగు నుండి అయిదువేలవరకు వుంది. కొన్ని నియోజకవర్గాలలో అది ఏడు, లేక ఎనిమిదివేలవరకు కూడా వెళ్ళింది. ఇలాంటి పరిస్థితి దేశంలో మరెక్కడా కనబడటం లేదు. 1956 కంటే ఓటర్లు ఎక్కువ అయినప్పటికి ఇన్ని క్లయిములు రావటం విపరీతంగా వుంది." అని శ్రీ సుందరం చెప్పారు.

వారినిందటవచ్చిన ఉప ఎన్నికల కమిషనర్ శ్రీ పి. ఎన్. సుబ్రహ్మణ్యం ఒక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనూ మరలకొతగా ఓటర్లను నమోదు చేయించే ఉద్దేశ్యం లేదని చెప్పారు.

శ్రీ సుందరం ఇవ్వాళ ముఖ్యమంత్రి శ్రీ పంబూద్రిపాడ్ ను, ఎన్నికలశాఖకు చెందిన మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ ను కలుసుకున్నారు. రేపు రాష్ట్రంలోని రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఆర్థశాఖవారి పిర్రె జాబితాలలో చేర్చటానికి తీసుకోవలసిన చర్యలను చర్చిస్తారు.

"ఓటర్ల జాబితాలు సాధ్యమైనంత వరకు పక్కాగా వుండాలనేది మా ఉద్దేశ్యం. జాబితాలలో బినామీ ఓటర్లు వుండకూడదు. ఒక పేరే రెండు మార్లు వుండకూడదు. ఈ పని రాజకీయ పక్షాల సహకారము లేనిదే సాధ్యం కాదు" అని శ్రీ సుందరం చెప్పారు.

చేనేత వస్త్రాల అమ్మకాలపై ప్రత్యేక ముద్రా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: చేనేత వస్త్రాల అమ్మకాలపై మామూలుగా యిస్తున్న ముద్రా తోపాటు, ప్రత్యేక ముద్రాను గూడా యిస్తూఉంటే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ కనుంగో లోక్ సభలో చెప్పారు.

ప్రత్యేక ముద్రాను, యిరుముందు కూడా యిస్తూ ఉండాలని కోరుతూ ప్రభుత్వానికి అనేక లేఖలు వచ్చాయని క్రియుతులు సుబోధ్ హాన్సదా, కె. టి. కె. తంగమణి గార్లకు, వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు.

1953 వరదలతర్వాత ప్రమాణాలు

చెప్పినపనులను ఇప్పటికైనా చేయాలి

కరకట్టల ఎత్తు పథక ప్రకారం పెంచి, పోచంపాడు డాం నిర్మించడం అవసరం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 8: గోదావరి నదికి ఈ సెప్టెంబరు మొదటివారంలో వచ్చిన వరదలవల్ల, 1953 వరదలతర్వాత నిపుణులు చెప్పినపనులను తక్షణం చేయాలని తేలింది. రెండుపనులకు ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని స్పష్టమైంది. గోదావరిపై వరద నిరోధానికి ముందు పోచంపాడువద్ద 'డాం'ను నిర్మించాలి. భద్రాచలంనుంచి యానాం దాకాను, బూర్గంపాడు నుంచి నర్సాపురందాకాను, గోదావరినదికి నదీముఖం దగ్గరలో వున్న డెల్టాలదగ్గర గోదావరి పాయలకు కట్టలు బలం చేయడానికి వెంటనే పూనుకోవాలి.

రెవన్యూశాఖా మంత్రి శ్రీ కళా వెంకట్రావు చెప్పినట్లు ప్రధానంగా భగవతిక్రృపకు, తరువాత ప్రజల, ప్రభుత్వోద్యోగుల హృదయపూర్వక సహకారంవల్ల ఆంధ్రదేశానికి రానున్న ఒక పెద్ద ఆపద తప్పిపోయింది. పాడువులో చిన్నచైనా వరద ఉధృతంలో గోదావరి గంగకన్న మిన్న. అందువల్ల గోదావరినది వరదలను అదుపులో పెట్టి, నదీజలాలను సద్వినియోగం చేసి పన్నవాణిజ్య ఆంధ్రుల మనోరథంపలించి ప్రజల దారిద్ర్యము తీరనలగు, సాధారణంగా వరద రావడంతోటే వెంటనే ఏదో వరదనిరోధానికి చెయ్యాలంటూ ఉండటమూ, కొన్ని ప్రణాళికలు తయారు అవుతూ ఉండటమూ, చివరకు కాలహరణము జరగడమూ ప్రజలకు అనుభవైకవేద్యం.

ఈ వరదలో ఎక్కడికి వెళ్లినా—"1953 తర్వాత ప్రమాణులు చెప్పిన గోదావరి కట్టలు బలంచేసే పథకాలు అమలుచేస్తే నదికట్టలను అంత ఊరబాదేదిగాదు. ప్రజలు ఇప్పటివలె అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని అవస్థపడవలసిన పనిచేదిగాదు — అంటూ వచ్చారు.

గత 58 ఏండ్లలో గోదావరి వరదలు పెద్దఎత్తున జాబ్లగుయిదు సార్లకన్న హెచ్చురాలేదు. 1852 లో ప్రజలు హాలిట పెన్నిధిగా భద్రాచలేశ్వరం ఆనకట్టను 9 అడుగుల 55 అడుగులతో కాటన్ మహర్షి నిర్మించాడు. ఆయన దుస్సూచనాదెంపద్ద ఆనకట్ట కట్టి పడవల రాకపోకలకు సౌకర్యం చేశాడు. ఇప్పుడల్లి పద్ద గూడా గోదావరికి ఆనకట్ట కట్టి, అప్పుడు వచ్చిన ఆపదలవల్ల అది పూర్తి చేయలేకపోయాడు. గన్నవరంవద్ద పైన తెలుపు అక్వెడక్టు కట్టాడు. కాలేరు, కృష్ణ, గోదావరి నదులపై ఆనకట్టలు కట్టి ప్రజలు క్షామదేవతకు బలిగా పండా అతి డెంతో పేదచేశాడు. డెల్టా ప్రజలు, దీపం పెట్టుకొని కాటన్ దొర్లని పేరు తలచుకుంటూ ఉంటారు.

కృష్ణ ఆనకట్ట దెబ్బతిన్నాక కృష్ణా బారేజి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొన్నది. 1945 వరదలకు పైనతేయపై గన్నవరం అక్వెడెక్టు దెబ్బతిన్నాక మన ప్రభుత్వం పునర్నిర్మాణం చేసినది. కాటన్ రెండు లక్షల లోపు పూర్తి చేయగా గన్నవరం అక్వెడెక్టు పునర్నిర్మాణానికి 25 లక్షలు అయినది. 1949 లో ఈఅక్వెడెక్టుకు, అప్పటి రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు ప్రారంభోత్సవం చేశారు. ఆ అక్వెడెక్టుకు ఎదురుగుండానే నిరక్షరాస్యత ప్రతీయని ఆంధ్రదేశమంతా చెయ్యెత్తిమొక్కి డొక్కాడ నీరిమ్మగారి లంకల గన్నవరం కనిపిస్తూ ఉంటుంది. ఈ ఏడు వచ్చిన వరదకు ఆ వూరు గూడా దెబ్బతిన్నది.

గోదావరికి 1986 లో వచ్చిన వరద ఆనకట్ట ఎగువన 16.5 అడుగులు ఉన్నది. దాన్నిబట్టి కొన్ని చోట్ల అయిగు నుంచి అరడుగుల దాకానూ, దిగువన అయిదునుంచి నాలు అడుగుల దాకాను గోదావరికి వరదకట్టను నిర్మించారు. 1958 లో వచ్చిన వరద 19.5 అడుగులదాకా వెళ్ళినది. దాన్నిబట్టి వరదకట్ట పెంచడానికి దాదాపు నాలుగుకోట్ల ప్రణాళిక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకట కృష్ణయ్యగారు రచించారు. శ్రీ సీ. రాజగోపాలాచారి ప్రభుత్వం దాన్ని సంజూరు చేసినది. 18 అడుగుల వచ్చినప్పుడు క్రితంసారి గండ్లు పడినవి. ఈసారి 18 అడుగుల నీరు 14 గంటలు ఉన్నా గండిపడకపోవటం అద్భుతం. అంతలో ఆంధ్రరాష్ట్రం వేరైనది. కడిలేశ్వరపురం, ఏనుగులమూల్, రాజమహేంద్రవరంలో కొన్నిచోట్ల ప్రభుత్వము కట్టలు కొంత మరమ్మతుచేసినది. 'మాకీగోదావరికట్ట బలం చేయవద్దు' పేరిప్రాజెక్టు ఎమున్నా కట్టుకుంటాము అని కొందరు అన్నందున కొండర్లుపిలిచి కూడా, కొండర్లలో వచ్చిన పేచీలవల్ల కూడా గోదావరి కట్టల మరమ్మతు కార్యక్రమం ప్రభుత్వం వాయిదా వేసినది. అయితే రెండుమూడేళ్లుగా, వరద లేకు వస్తుందనగా కూడా పురుషోత్తమపట్నంనుంచి భద్రాచలేశ్వరం దాకా కట్ట బలంచేసే పంగతి ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉన్నది.

భద్రాచలేశ్వరంవరకేగాక అటు భద్రాచలమూ, ఇటు యానాంవరకు, అటు నర్సాపురంనుంచి, బూర్గంపాడువరకు గోదావరికట్ట బలంచేయడం అవసరమని ఈ వరదలు ఋజువుచేసినయి.

గోదావరి ఆనకట్ట

భద్రాచలేశ్వరం ఆనకట్ట పునర్నిర్మాణం గూడా పదేళ్ళుగా ఆలోచిస్తూనే ఉన్నారు. ఆనకట్ట 18 వేల అడుగుల చిల్లర మూడెడుగులనుంచి ఆరడుగులు పెంచితే వృద్ధఆనకట్టవతుఅవుతుందేమో అని కొందరు ఇంజనీర్లు అనుకూనము. అయి అడుగులవరకు తెలుపుల ఎత్తు పెంచితే భయం లేదనీ, అయి లక్షలు నుంచి దాదాపు పది లక్షలదాకా పెరిగిన ఆయకట్టుకు పుష్కలంగా నీరు అందజేయవచ్చునని మరి కొందరు ఇంజనీర్లు అభిప్రాయం. 'డిజిటా' టేబు ఏర్పాటు చేయవచ్చునని కొందరూ, కొత్త రకం తెలుపులు పెట్టేముందు ఆలోచించాలని కొందరు అంటున్నారు. ఏది ఏమైనా గోదావరి ఆనకట్ట తెలుపుల పునర్నిర్మాణ విషయం ప్రణాళిక కూలంకషంగా చర్చించి పరిణామ పథకాన్ని ఆమోదించి త్వరలో అమలు చేయాలి.

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి అంతరాయాలు పూర్తిచేయాలి. ఇప్పుడల్లి, ప్రాజెక్టు పరిశోధనలు చేయించాలి. ఇప్పూరుకట్ట జరిగిన పరిశోధన ఏమయ్యాయో తెలియచెప్పాలి. పోలవరం దగ్గిర దాదాపు 50 లక్షలు చేసిన ఖర్చు పాగరంలో కలిసిపోయినది. పోలవరం దగ్గిర బాణేజీ కట్టేపని విషయం యోచించాలి.

రాజమహేంద్రవరంవద్ద కట్టిన రైలు వంతెన ఆనకట్టగా ఉన్నదో లేదో తరచు పరిశీలన చేయించాలి. రెలు వంతెన, ఆనకట్టకు ఎగువన చేసిన లంకలవల్ల ప్రవాహ గమనానికి, వరదలకు, ఎట్టి సంబంధము ఉన్నదో ప్రవీణులచే పరిశీలన చేయించాలి. లంకలలో కాపురాలు పెట్టిన జనాన్ని గట్టుపై కాపురాలు మార్పించి లంకల్లో మామూలు రోజుల్లో పాసుచేసుకొనే ఏర్పాటు చెయ్యాలి. యానాం, కింకరసు పంగ, మున్నగు చోట్ల లాపులకట్టే ఏర్పాటు పరిశీలించాలి. కాకినాడమరుగుతోటల ముందుకుండా కట్టలు వేయించాలి.

ఈ వరదల్లో విశేషం పి. డబ్ల్యు. డి శాఖతో రెవన్యూ, ప్రజారోగ్యశాఖ, ప్రణాళికశాఖ అన్నిశాఖలు కలసి పని చేసినవి. ప్రభుత్వశాఖలు, ముఖ్యంగా పోలీసుశాఖకూడా ప్రశంసనీయంగా పనిచేసినవి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ శేషగిరిశాస్త్రివాసరావు డెల్టాపని తీరుగా జరిపిన వారు చూపినవిబ్బరం ప్రశంసనీయం. రాజమహేంద్రవరం, నర్సాపురంవంటి పట్నాలలో ప్రజాహితి సంస్థలు చేసినసేవ ఆదర్శవంతమైనది.

వరదవార్త సౌకర్యాలు

గోదావరిపై నిపుణుల్రీ వార్తల సౌకర్యానికి రాష్ట్రప్రభుత్వం రెండున్నర లక్షలు మంజూరు చేసినదిగాని అది అమలుగాలేదు. భద్రాచలంలో పని చేసిన తాత్కాలికపాలకశాఖలోని ఈ సౌకర్యం తృప్తికరముగాపనిచేయలేదు. పోలవరంలో పోలీసుశాఖపై ఇందుకు ఆధారపడవలసి వచ్చినది. కడెంలో టెలిఫోనుసౌకర్యం లేదు. వరదలను సూచించేలకట్టడానికి, ఇంద్రావతి, ప్రాణహిత, కిన్నెరసానులు కలిసేచోట, భద్రాచలం, కడెం మున్నగు చోట్ల బందోబస్తు అయిన వరదసూచన ఏర్పాట్లు చెయ్యాలి. ప్రభుత్వం వెంటనే ఒక ప్రవీణులసంఘాన్ని నియమించినగోదావరి వరదనివారణ చర్యల విచారించి, వారి సిఫార్సులను అమలు చెయ్యాలి.

బొంబాయి మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 10:

కాండి-100 తులాలు-	రు 186-5-0
బంగారం - తులం -	రు 107-8-0
వరసు -	రు 70--10

మద్రాసు, సెప్టెంబరు 10: తెలుపు సాయంత్రంలోగా తెలంగాణాలో విస్తృతంగానూ, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రదేశ్ లో అక్కడక్కడ వాన పడవచ్చును. ఇవ్వాళ ఉదయం వరకు నెల్లూరులో 3 సెంటిమీటరు, హైదరాబాదులో 2 సెంటిమీటర్లు వానపడింది.

విషపదార్థాల ఉత్పత్తి, రవాణాలు

క్రమబద్ధం చేసేందుకు త్వరలోనే శాసనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: క్రిమిసంహారక విషపదార్థాల, ఉత్పత్తినిల్వ, పంపిణీ, రవాణాలను క్రమబద్ధం చేసేందుకు, సమగ్రమైన శాసనం తీసుకొనిరావాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ డి. డి. కర్వార్కర్ ఇవాళ లోక్ సభలో చెప్పారు.

కేరళ, మద్రాసు రాష్ట్రాలలో గడ్డకలిపితమైన ఆహారం తినడంవల్ల సంభవించిన మరణాలనుగురించి విచారణ సంఘ నివేదికను ఇవాళ లోక్ సభ చర్చించింది. ఈ చర్చ సందర్భంలో డా॥ కర్వార్కర్, ప్రభుత్వం తలపెట్టిన శాసనం ముసాయిదా తయారు చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమించామని తాను చెప్పారు. క్రిమిసంహారక విషపదార్థాలను నిల్వచేసే డబ్బాలు ఏవిధంగా ఉండాలో తెలిపేందుకు, ఈ డబ్బాలపై తెలిసుకు (లేబిల్) అతికించడంలోనూ, ఇంకా విటి రవాణాకు సంబంధించిన ఇతర విషయాలలోనూ పాటించవలసిన నిబంధనలను తయారుచేయడానికి, ఇంకో ఉపసంఘాన్నికూడా ప్రభుత్వం నియమించింది.

విచారణ సంఘం సిఫార్సులన్నింటినీ సూత్రప్రాయంగా ప్రభుత్వం ఆమోదించి, అందుకు తగ్గట్లుగా అనేక చర్యలు తీసుకొంటున్నదని డా. కర్వార్కర్ చెప్పాడించారు.

ప్రమాదకరమైన పదార్థాలను, ఆ పదార్థాలను గురించి అబద్ధమైన సమాచారం తెలిపే వారికి ఎక్కువ జుల్మానాలు విధించేందుకు భారతీయ నౌకా రవాణా చట్టాన్ని సవరించాలని వాణిజ్య, రవాణాలశాఖ ఆలోచిస్తున్నట్లుకూడా డా. కర్వార్కర్ తెలియజేశారు.

విషం కలిసిన ఆహార పదార్థాల విధ్వంసం

తిరువేంద్రం, సెప్టెంబరు 9: కైహిందు నౌకమంచి దిగుమతియైన ఆహారపదార్థాలను-ఫాలిదాల్ విషం కలిపినట్లు నిర్ధారణ అవడంచేత, నిధ్వంసం చేయాలని ఆ పదార్థాలు యజమానులను పరిహారం చెల్లించాలని నిర్ణయమైంది.

ఎర్నాకులం, త్రిచూర్, క్విలన్, కొట్టాయం జిల్లా కలెక్టర్లు ఇవాళ రాష్ట్ర ఆహారమంత్రి అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయం చేశారు.

సాంకేతిక విద్యాభివృద్ధి అమెరికా ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఇంజనీరింగులోను, సాంకేతిక శాస్త్రంలోను 'పోస్ట్ గ్రాడ్యుయేట్' కోర్సులు ప్రారంభించడానికి, సాంకేతిక విద్యాలయాలకొరకు తగినంతమంది ఉపాధ్యాయులను తయారు చేయడానికి 1959 లో సాంకేతిక సహాయ కార్యక్రమంక్రింద భారతదేశంలోని అయిదు సాంకేతిక విద్యాలయాలకు ఆర్థికంగా సహాయం చేయడానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించినది.

సాంస్కృతిక వ్యవహారాల శాస్త్రీయ పరిశోధనశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ పై విషయాన్ని ఈ వేళ రాజ్యసభలో వెల్లడిచేశారు.

ఆ సంస్థలు ఇవి: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్; బెంగాల్ ఇంజనీరింగ్ కళాశాల, కలకత్తా; రూర్కీ విశ్వవిద్యాలయం; పూనా ఇంజనీరింగ్ కళాశాల; గిండీ ఇంజనీరింగ్ కళాశాల, మద్రాసు.

అమెరికా 26 మంది నిపుణులను పంపుతుంది. 80,000 డాలర్ల విలువకల గిన పరికరాలు ఇస్తుంది. అమెరికాలోని సంస్థలలో 20 మంది భారతీయులకు శిక్షణ గరపుతుంది.

అమెరికాప్రభుత్వం ఈ ఏడాది అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి 60 మందికి ఉపకార వేతనాలు ఇవ్వడానికి కూడా అంగీకరించినది. వారు శిక్షణపొందినతరువాత దేశంలోని సాంకేతిక విద్యాలయాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తారు.

సంక్షేమ సలహాసంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 10: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాజ సంక్షేమ సలహా సంఘంలో, హైదరాబాదు వాస్తవ్యురాలు శ్రీమతి రాధా మిశ్రాని అదనపు అవధికారిణి ప్రభుత్వం నియమించింది. ఈమె 1959 ఆగస్టువరకూ సభ్యురాలుగా వుంటారు.

లో

కార్మిక తరగతి జీవనమూల్యం

హైదరాబాదు, ఏలూరుల్లో పెరుగుదల

["ఆంధ్ర పత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 9: కార్మిక తరగతుల జీవనమూల్యం 1958 జూన్‌నుండి జూలై (1943-44 సంవత్సరం 100 ప్రాతిపదికగా) హైదరాబాదు నగరంలో 9, ఒరంగల్లులో 18, నిజామాబాదులో 7 పాయింట్లు పెరిగింది.

గణాంకశాఖ ప్రకటన ద్వారా హైదరాబాదు నగరంలో ఆహార గ్రూపు జూన్‌నుండి జూలై 208 నుండి 217అయి 17 పాయింట్లు పెరిగినట్లు తెలుస్తోంది. వంటచెరుకు, దీపాల గ్రూపు 170 నుండి 177, వస్త్రాల గ్రూపు 121 నుండి 122 కి పెరిగింది. ఇంటిఅద్దె, చిల్లర, మత్తుపదార్థాల గ్రూపులు ఏమీ మార్పులేకుండా వరుసగా 100, 214, 169 పాయింట్లుగానే వుండి.

ఆహార గ్రూపు ఒరంగల్లులో 200 నుండి 218 కి, నిజామాబాదులో 219 నుండి 227 కి పెరిగింది.

1935-36 సంవత్సరం 100 పాయింట్లు ప్రాతిపదికగా తక్కువ వేతనవర్గాల జీవనమూల్యం జూన్ నుండి జూలైకి విశాఖపట్నంలో 2 పాయింట్లు, ఏలూరులో 19 పాయింట్లు ఎక్కువైంది. ఆహార గ్రూపు సూచి విశాఖపట్నంలో 4 పాయింట్లు, ఏలూరులో 26 పాయింట్లు పెరిగింది.

ఉస్మానియా ఆర్ట్సు కళాశాల

విద్యార్థుల సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 9:— విద్యార్థుల సంఘం అధ్యక్షుడూ ఉపాధ్యక్షుడూ ప్రధాన కార్యదర్శిని కొట్టినందుకు నిరసనగా ఉస్మానియా ఆర్ట్సు కళాశాల విద్యార్థులు నిన్న తరగతులకు గైర్‌హాజరైనారు.

అధ్యక్షుడూ, ఉపాధ్యక్షుడూ కొట్టిన దెబ్బలకు ప్రధాన కార్యదర్శి జె. వి. రాఘవేంద్రరావు వళ్లు తెలియకుండా కమిలిపోయినట్టు. ఈ అఘాయిత్యం చేసినవారిపై చర్యతీసుకోవలసినదిగా విద్యార్థులు చేసిన ఆందోళన ఫలితంగా, నిన్న జరగవలసిన విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం వాయిదా పడింది. విద్యార్థులు తిరగతులకు హాజరు కాలేదు.

అభిప్రాయ భేదాల కారణంగా ఈ సంఘం ప్రధాన కార్యదర్శిని, అధ్యక్షుడు తుక్రవారంనాడు కొట్టాడట. కనీసం పరిష్కరించడానికి కళాశాల ప్రధానాధ్యాపకుడు యత్నించారు. అయినా మళ్లాడు కుళ్ళి ప్రధాన కార్యదర్శిని ఉపాధ్యక్షుడు కొట్టాడని కొందరు అంటున్నారు.

విద్యార్థులతో కళాశాల ప్రధానాధ్యాపకుడు నిన్న సమాలోచనలు జరిపారు. విద్యార్థి సంఘం ప్రస్తుత కార్యవర్గాన్ని వెంటనే రద్దుచేసి కొత్త కార్యవర్గం ఎన్నికలను ఏర్పాటు చేయవలసినదిగా విద్యార్థులు కోరారు.

దేశపునర్నిర్మాణంలో గ్రంథాలయాల పాత్ర

విద్యామంత్రి వద్దకు రాయబారం

హైదరాబాదు సెప్టెంబరు 9: ఆంధ్రదేశంలో గత అర్ధశతాబ్దానికి పైగా జరిగిన సర్వతోముఖాభివృద్ధికి గ్రంథాలయోద్యమం నిర్వహించిన పాత్రని వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పక్షాన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు గారికి ఈ నెల 8 వ తేదీన ఒక విజ్ఞప్తిని సమర్పించడం జరిగింది.

అందులో గ్రంథాలయోద్యమాన్ని సుసంఘటితం చేయటానికి తద్వారా దేశాభ్యుదయానికి కృషి చేయడానికి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం చేసినసేవ స్థూలముగా పొందుపరచబడింది. జాతీయ పునర్నిర్మాణయుగంలో పండిత్ నెహ్రూ ఆశించిన రీతిగా విస్తృతంగా గ్రంథాలయోద్యమవ్యాప్తి జరగాలంటే అవసరమయ్యే కనీస కార్యక్రమాన్ని వివరిస్తు దాని నిర్వహణకు ప్రభుత్వం చేయవలసిన కనీస సహాయాన్నైనా చేయవలసిందిగా విజ్ఞప్తిలో తెలుపబడింది.

ఈ రాయబారానికి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు నాయకత్వం వహించారు. మంత్రి ప్రభుత్వపక్షాన చెయ్యదగిన సహాయం గురించి ఆలోచిస్తామన్నారు.

కీ. శే. పెన్మెత్స వెంకటరాఘవరాజు

తెణుకు, సెప్టెంబరు 8: గోటి రుపాధ్యాయులు శ్రీ పెన్మెత్స వెంకటరాఘవరాజు మొన్న రాత్రి స్వర్గస్థులైనారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు. వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు, ఉన్నారు.

వీరు వ్యవసాయ రంగంలో ఎంతో అనుభవం గలవారు. భూసారం తీయడం, పంటలు అంచనా వేయడంలో వీరు చాలా నిపుణులు. వీరు బీదవిద్యార్థులకు లక్షరూపాయల నిధి ఏర్పరచారు. దానిమీద వడ్డీని అన్ని కులాలకు చెందిన పేద విద్యార్థులు కిస్తారు.

వీరు కృష్ణాష్టమిరోజున జన్మించి, తిరిగి కృష్ణాష్టమి నాడే పరమపదించడం ఒక విశేషం. (స్వ. వి.)

గోధుమల ఎగుమతి నిషేధం ఉత్తరువు

హైదరాబాదు, సెప్టెంబరు 9: భారత ప్రభుత్వం జారీచేసిన (దక్షిణ మండలంలో ఎగుమతులను అదుపులో పెట్టే) గోధుమల ఎగుమతి ఉత్తరువు ఆంధ్రప్రదేశ్ తేనికి, మద్రాసు, మైసూరు, పుదుచ్చేరికి వర్తిస్తుంది. ఈ ఉత్తరువు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అనుమతి ఉంటే తప్ప గోధుమలను ఎవరూ ఎగుమతి చెయ్యరాదు; ఎగుమతి చెయ్యడానికి సహాయపడరాదు. ప్రయాణీకులు తమ సామానుతో ఐదు సేర్లలోపు గోధుమలను తమతో తీసుకు వెళ్లవచ్చు. ప్రభుత్వ ఖాతాన ఎగుమతి చెయ్యవచ్చు. ఈ ఉత్తరువు వెంటనే అమలులోకి వస్తుంది.

వినోబా జయంతి ఈ నెల 11 నుంచి అక్టోబరు 10 దాకా

హైదరాబాదు, సెప్టెంబరు 9: ఈ నెల 11 నుంచి అక్టోబరు 10 దాకా రాష్ట్రమంతటా 'వినోబా జయంతి' జరపాలని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి నిర్ణయించింది.

హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో ఈ ఉత్సవాల సందర్భంలో ప్రభాత్ ఫేరీలూ, ఊరేగింపులూ జరుగుతాయి.

ధాన్యాలూ, డబ్బూ విరాళంగా సేకరించేందుకు జంటనగరాలలోని ఇండ్లలో 10 మంది సర్వోదయపాత్రలను పెడతారు.

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో ఈ నెల 11 వ తేదీ ఉదయం జరిగే సభకు ప్రభాకర్ జీ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రశాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, గాంధీస్మారకనిధి ప్రధాని కార్యదర్శి శ్రీ రామచంద్రన్ ప్రభృతులు ప్రసంగిస్తారు. 18 వ తేదీన మహిళా కళాశాలనుంచి పెదఊరేగింపు జరుగుతుంది.

ఈ నెల 14 వ అసిఫ్‌నగర్ లో జరిగే సభకు ప్రజాశిక్షణ శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహిస్తారు.

అస్పత్రిలో వైద్యురాలి నియామకం

చాగల్లు మండల కాంగ్రెసు విజ్ఞప్తి

నిడదవోలు, సెప్టెంబరు 6: ప్రభుత్వ వైద్యశాలలో ఒక వైద్యురాలిని, కొంతమంది వర్కులను, వెంటనే ఏర్పాటు చేసి, దిన దినమూ పెరిగిపోతున్న రోగులకు సహాయ పడవలసినదిగా మండల కాంగ్రెసుప్రభుత్వమును కోరారు.

మండల కాంగ్రెసు కార్యాలయం ఊనగట్లులో స్థాపించాలని తీర్మానించారు.

శ్రీ ఆళి హనుమంతరావు సభ్యులకు సత్కారం చేశారు.

శ్రీ డి. వీరబ్రహ్మం వందనము లర్పించారు.

నిడదవోలు, సెప్టెంబరు 6: చాగల్లు స్థలంలో చాగలు మండల కాంగ్రెసు సంఘం గత నెల 31 వ సమావేశమైనది.

ఆహారధాన్యముల పంటలు అధికంగా పండించవలసినదిగా రైతులను కోరుతూ తీర్మానించారు.

ఆర్థికశాఖ ఉపకార్యదర్శి నియామకం

సవరించిన నిబంధన వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 9:— ఆర్థికశాఖలో అయిదు సంవత్సరాలకు తక్కువ కాకుండా "అసిస్టెంట్ సెక్రటరీలుగా" పనిచేసినవారి జాబితా నుంచి ఆర్థికశాఖ ఉపకార్యదర్శిని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. తిరుగుణంగా అందుకు సంబంధించిన నిబంధనలను, రాజ్యాంగంలోని 309 వ నిబంధన ప్రకారం ఆంధ్రప్రదేశ్ గవర్నరు సవరించారు. ఈ సవరణ కిందటి ఫిబ్రవరి 26 నుంచీ అమలులోకి వచ్చినట్టు పరిగణిస్తారు.

గోదావరి కట్టలకు వెంటనే చేయవలసిన మరమ్మతులు

నివేదిక పంపించవలసినదిగా ఆదేశం

హైదరాబాదు, సెప్టెంబరు 9: గోదావరి కట్టలకు వెంటనే చేయవలసిన మరమ్మతుల నివేదికను పంపించవలసినదిగా ధవళేశ్వరం సూపరింటెండింగ్ ఇంజనీరును, నీటిపారుదల సౌకర్యాలశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు కోరారు.

ఈయేడు మరమ్మతుపనులు జరిపించడానికి వీలుగా, గోదావరి డెల్టాలో మంజూరుచేసిన పథకాలుకాక, గోదావరి కట్టలు బలహీనంగావున్న ప్రాంతాలన్నిటినీకూడా గుర్తుపెట్టవలసినదిగా సూపరింటెండింగు ఇంజనీరును నీటిపారుదల సౌకర్యాలశాఖమంత్రి కోరారు.

కడెం బ్రాజెక్టుకు వెంటనే చేయించవలసిన మరమ్మతులూ, ఆ ప్రాజెక్టుకింది వెయ్యి ఎకరాల భూమికి నీళ్లి సప్లయి వ్యవహారాలను గురించి ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ శ్రీయుతులు ఎ. ఆర్. వెంకట్రామన్, జె. సి. హార్డికర్, జి. ఎ. నరసింహారావు గారలతో మంత్రి సమావేశం జరిపారు.

కాకినాడ, రామచంద్రపురం, అమలాపురం, రాజోలు తాలూకాలలో వరదవల్ల నష్టపడిన ప్రాంతాలను చూచి వచ్చేందుకు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు నిన్న రాత్రి కాకినాడకు బయలుదేరివెళ్లారు; 14, 15 తేదీలలో విజయవాడ, గుంటూరు వెళ్ళి 16 వ ఇక్కడికి తిరిగి వస్తారు.

రెవెన్యూమంత్రి కార్యక్రమం

హైదరాబాదు, సెప్టెంబరు 9: ప్రభుత్వ పరిశీలనలోఉన్న భూదాన, గ్రామదాన బిలులను గురించి మాటాడేందుకు ఆచార్య వినోబాభావేను బొంబాయిరాష్ట్రంలో ఈ నెల 25 న రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు కలుసుకుంటారు. భూమి సంస్కరణల వ్యవహారంగురించి ప్రణాళికల నిర్ణాయక సంఘంతో సమాలోచనలు జరిపేందుకు రెవెన్యూమంత్రి ఈ నెల 19 వ ఢిల్లీకి వెళ్తారు. ఆ సమాలోచనలు ఈ నెల 20 నుంచి 28 దాకా జరుగుతాయి. ఆచార్య వినోబాను కలుసుకునేందుకు ఈ నెల 25 వ రెవెన్యూమంత్రి సూరత్‌కు వెళ్తారు. 28 వ ఇక్కడికి తిరిగివస్తారు.

వలివేరు పంచాయతీ అధ్యక్షుడు

తెనాలి, సెప్టెంబరు 8: ఈ తాలూకాలోని వలివేరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తిమ్మా అప్పిరెడ్డి ఎన్నికను ఖాయంచేస్తూ, గుంటూరు ఎన్నికల ఉద్యోగి శ్రీ పి. యస్. అనంతం ఇటీవల తీర్పు చెప్పారు. (స్వ. వి.)

శ్రీ గుంటూరు నరసింహారావు ఎన్నిక

సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు సభ్యుడుగా

మద్రాసు, సెప్టెంబరు 10: శ్రీ గుంటూరు నరసింహారావు నగరాభివృద్ధి మండలి ట్రస్టీగా ఎన్నికైనారు.

ఈ సభ్యత్వమునకు శ్రీ నరసింహారావు అభ్యర్థిత్వపత్రం ఒక్కటే వచ్చినందున వారిని ఎన్నికైనట్లుగా ప్రకటించి ఎన్నిక నిమిత్తం 12 తేదీకి ఏర్పాటు చేసిన కవున్సిల్ ప్రత్యేక సమావేశమును మేయరు శ్రీమతి తారా చరియన్ రద్దుచేశారు.

మద్రాసు ఎగువ సభ అధ్యక్షత

పార్టీనాయకులకే నిర్ణయాధికారం

మద్రాస్, సెప్టెంబరు 10: ఎగువ సభ అధ్యక్షుడి స్థానమునకు అభ్యర్థిని శాసనసభా కాంగ్రెసు పక్షం నాయకుడు నిర్ణయిస్తారు.

శాసనసభా కాంగ్రెసు పక్షం నిన్న సాయంత్రం శ్రీ కె. కామరాజు అధ్యక్షతను సమావేశమై ఎగువ సభ అధ్యక్షుడికి అభ్యర్థిని నిర్ణయించే అధికారమును పార్టీనాయకునికి యిచ్చారు. మొత్తం 182 గురికి 127 మంది సభ్యులు హాజరయ్యారు.

సర్వశ్రీ టి. వి. దేవరాజమొదలియార్, యం. శేషాచారియార్, టి. తోగిగౌడర్, టి. దొరైరాజన్, ఎస్. ఆర్. పేరుపతి (రామబాడి రాజా)లను పార్టీలో చేర్చుకోవద్దని అఖిల భారత కాంగ్రెసు సంఘమునకు సిఫార్సు చేశారు.

వివాహ మహోత్సవాలు

మద్రాసు, సెప్టెంబరు 10: స్కూరు పేరీ కోటింగ్ కంపెనీ యజమాని శ్రీ పి. జి. వైతిలింగఅయ్యార్ తమ కుమార్తె చి॥ సౌ॥ సుబ్బలక్ష్మిని రైల్వే బోర్డులో సీనియర్ డిజైన్ అసిస్టెంటు చి॥ ఆర్. వి. నారాయణన్‌కు ఇచ్చి వైభవంగా వివాహం చేశారు. బంధు మిత్రులు పలువురువచ్చి వధూవరులను ఆశీర్వదించి కానుకలను ఇచ్చారు.

* * *

అమాల్గమేషన్సు ప్రయివేట్ లిమిటెడ్ చీఫ్ ఆడిటరు, గౌరవ మాజిస్ట్రేటు శ్రీ ఎస్. కృష్ణస్వామి తమ కుమార్తె చి॥ సౌ॥ ప్రమీలను, చి॥ ఎస్. బాలసుబ్రహ్మణ్యంకు ఇచ్చి పెరంబూరులో వైభవంగా వివాహం జరిపారు.

జిల్లా అభివృద్ధి మండలుల ఏర్పాటు

బిల్లుకు మద్రాసు శాసనసభ ఆమోదం

మద్రాసు, సెప్టెంబరు, 10: జిల్లా అభివృద్ధి మండలులను ఏర్పాటుచేసే బిల్లును మద్రాసు శాసనసభ నిన్న ఏకగ్రీవముగా ఆమోదించారు. చర్చకు సమాధానం ఇస్తూ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా మండలులను ఏర్పాటు చేయదలచి సందున అరువెలలోగా ఏర్పాటు చేయాలనే నిబంధన అవసరం లేదనీ, జిల్లా సహకార బ్యాంకుల ఆధ్యక్షులను కూడా మండలులలో సభ్యులుగా నియమించాలనే సూచనను అంగీకరిస్తున్నామని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. రోడు రవాణాను కూడా అభివృద్ధిమండలి విధులలో చేర్చటానికి తమకు అభ్యంతరం లేదన్నారు.

అంతట సానికపాలన మంత్రి శ్రీమతి లూర్దమ్మాళ్ కూడా ప్రతిపాదించిన బిలును సభ ఆమోదించారు.

సహకారభూమి తనఖా బ్యాంకు పాలకవర్గం

గుంటూరు, సెప్టెంబరు 6: సహకార భూమి తనఖా బ్యాంకు సాధారణ సభ్యులు ఆగస్టు 31 వ తేదీన సమావేశమై నూతన పాలకవర్గం ఎన్నుకున్నారు.

శ్రీ ఆర్. వి. వి. యస్. ప్రసాద్ అధ్యక్షులు, శ్రీ నిళ్ళంకర రావు రత్తయ్య ఉపాధ్యక్షులు, శ్రీ పెమ్మరాజు సత్యనారాయణ కోశాధికారి, శ్రీయుతులు గుంటుపల్లి వెంకటేశ్వరరావు, గింజుపల్లి బాపయ్య, వాసిరెడ్డి వెంకయ్య, దేవగిరి వెంకటసుబ్బారెడ్డి, ముప్పానేని రంగయ్య, ముల్లపరపు మల్లయ్యగార్లు సభ్యులు.

బ్యాంకు గుంటూరు, పశ్చిమ పల్లి తాలూకాలలోని గ్రామాల రైతులకు దీర్ఘకాల ఋణాలద్వారా భూమి అభివృద్ధి నిమిత్తమున్నూ పాతబాకీలు తీర్చుటకున్నూ అప్పులయిస్తున్నది. ప్రస్తుతం యీ బ్యాంకుకు సభ్యులనుండి కావలసిన అప్పులు రు 7,42,000 వున్నది. బ్యాంకు ఎరియాలోని రైతులనుంచి తమబాకీలు తీర్చుటకున్నూ, భూమి అభివృద్ధి నిమిత్తమున్నూ, అప్పు దరఖాస్తులు కావలసి చేయవలసినదిగా బ్యాంకుపాలకవర్గం సూచించింది.

నందిగామ తాలూకా వైద్యమండల సమావేశం

కొడాకంచి, సెప్టెంబరు 6: నందిగామతాలూకా ఆయుర్వేద వైద్యమండలి సర్వసభ్య సమావేశం 2 వ కృష్ణాజిల్లా వైద్యమండలి కంభంపాటి నాగభూషణంగారి అధ్యక్షతన జరిగినది. సభను ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ప్రారంభించారు. ఆయుర్వేదాభివృద్ధికి ఎవరు ఏ ప్రాంతీయ సంఘాన్ని స్థాపించినా ఒక్క పద్ధతిలోను, ఒక్క ఆశయములోనూ కృషిచేయటం అవసరమని చెప్పారు. కృష్ణాజిల్లా వైద్యమండలి సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వీరభద్రరావు తాలూకాలవారీగా సంఘాలు స్థాపించటం అవసరమనీ, యీ తాలూకా సమావేశాలు జరిపేందుకు తగినఏర్పాటు చేయవలసినదిగా తాలూకా వైద్యమండలి కార్యదర్శి బ్రహ్మానందాచారిగారిని కోరారు. శ్రీ బ్రహ్మానందాచారి మాట్లాడుతూ తాలూకా మహాసభ జరుపవలెనని కుతూహలమున్నదనీ యీ నెల చివరి వారములో మహాసభ జరిపెదమనీ, అందరి సహకారం కావాలనీ వివరించారు. శ్రీ వి. వి. రాఘవయ్య మాట్లాడుతూ యీ సంవత్సరం జగ్గయ్యపేటలో ఆయుర్వేద పేసంగి పాఠశాల జరుపవలెననీ, అందుకు సహాయం చేస్తామనీ పెద్దలందరూ తమ అనుభవాలను బోధించటం అవసరమన్నారు. పి. లక్ష్మీకాంతారావు మాట్లాడిన తరువాత కర్లలక్ష్మయ్యగారు వందనములర్పించారు.

వరదలకు నిలిపి వేసిన రైళ్ల పునరుద్ధరణ

మద్రాసు, సెప్టెంబరు 9: ఇటీవల వరదలకు నిలిపివేసిన ఈ క్రింది రైళ్ళను 7, 8 తేదీలనుండి మరల యథాపూర్వం నడుపుతున్నారు.

7 తేదీ నుండి ట్రయిన్ నెం. 420 ఏలూరు - రాజమండ్రి, నెం. 476 నిడదవోలు - నరసాపురం, నెం. 468, 467 రాజమండ్రి - నిడదవోలు మధ్య,

8 తేదీ నుండి నెం. యల్. యస్. 479, 480 పామర్రుకోట - తాడేపల్లిగూడెం, నెం. 419 ఏలూరు - రాజమండ్రి, నెం. 461 నిడదవోలు - నరసాపురం, నెం. 74 నిడదవోలు - కాకినాడ, నెం. యల్. ఎస్. 29, 88 రాజమండ్రి - పామర్రుకోటల మధ్య నడుస్తున్నాయి.

జిల్లాల్లో మంత్రుల పాదయాత్ర

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబర్ 8: గాంధీజయంతి వారంలో మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు వారి వారి జిల్లాల్లో పాదయాత్రలు జరపాలని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిశ్చయించినట్లు శ్రీ పిడతల రంగారెడ్డి తెలియజేశారు.

నిన్న వరంగల్లులో జరిగిన ఈ నిర్ణయాన్ని విపులీకరిస్తూ ప్రతి మంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు అక్టోబర్ 2 వ ప్రారంభించి 7 తాలూకాలలోనైనా పర్యటించాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు. అఖిల భారత కాంగ్రెసు సంఘం ఆదేశానుసారం ఈ నిర్ణయం జరిగిందన్నారు.

అధికారభాషా మహాసభ

అక్టోబరు 27 న హైదరాబాదులో

హైదరాబాదు, సెప్టెంబరు 9: కేంద్రంలో హిందీ, రాష్ట్రాలలో ప్రాంతీయభాషలను అధికారభాషలుగా చేయించటానికిగాను హైదరాబాదులో అక్టోబరు 27, 28 తేదీలలో మహాసభ జరుగుతుంది.

డాక్టరు పట్టాభి సీతారామయ్యఅధ్యక్షతను నిన్న కొచిగూడాలో జరిగిన సమావేశంలో పైనిర్ణయం జరిగింది.

సర్వశ్రీ సి. పి. సారథి, ఉన్నవ గోపాలకృష్ణయ్య, రఘువీరరావు, టోకర్సీ కపాడియా, పండిట్ నరేంద్రజీ, జి. యల్. సంఘీ, రాజా దూబేలు కార్యదర్శులుగా మహాసభలకు ఒక సన్నాహసంఘమును ఏర్పాటుచేశారు.

ఈ సంఘంలో ఇంకనూ సర్వశ్రీ అంజనేయశర్మ, సత్యనారాయణసుప్త, హరిలాల్ వాఘ్రే, బి. కిషన్‌లాల్, కె. గోతిమరావు, కృష్ణవల్లభదవే, కొండ్రావు, కప్పిరేరి. బి. సత్యనారాయణరెడ్డి, మగన్‌దంత్ పేటి, టి. సి. జైన్, జి. వ్యాస్, వంశీధర విద్యాలంకార్, బద్రి విశాల్ పిట్టీ, పయ్యాడ ఆలంఖండి మిశ్రీ, శ్రీమతి విమలాగోస్వామి సభ్యులుగా వున్నారు.

చిత్తూరు, నెల్లూరుల్లో గవర్నరు పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 9:— ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ సెప్టెంబరు 22 తేదీన తిరుపతిలో వుంటారు.

గవర్నరు 20 తేదీన రైల్లో బయలుదేరి తిరుపతివెళ్ళి 22 తేదీన అక్కడ వుండి అమర్నాథు మదనపల్లి వెడతారు. సుర్రంకొండను చూస్తారు. 24 తేదీన కావలిలో చిత్తూరుమీదుగా తిరుపతి వస్తారు. 25 వ తేదీన నూడూరు వెడతారు. నెల్లూరువెళ్లి 29 తేదీకి హైదరాబాదుకు తిరిగివస్తారు.

బి. అగ్రహారం ప్రాథమిక పాఠశాల

హైదరాబాదు, సెప్టెంబరు 9: కర్నూలుజిల్లా దేవనకొండ అభివృద్ధి కేంద్రం ప్రాంతంలోని బి. అగ్రహారంలో ప్రాథమిక పాఠశాల భవనానికి శాసనసభ్యుడు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి కిందటి నెల 31 న ప్రారంభోత్సవం చేశారు. పన్నులను అభివృద్ధిపనులకే వినియోగిస్తారని శ్రీ విజయభాస్కర రెడ్డి వివరించారు. రెండవ పంచవర్ష ప్రణాళికకు కావలసిన పెట్టుబడి సందర్భంలో ఇతర దేశాలమీద ఆధారపడకుండ దేశంలోనే పెట్టుబడిని సమకూర్చుకోడం అవసరమన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాల ప్రధాన శాఖీయులను జిల్లాప్రజాశిక్షణ శాఖాధికారి వివరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అభివృద్ధిశాఖ ఉద్యోగులు, శ్రీయుతులు సోమిరెడ్డి, కృష్ణమూర్తి గారలుకూడా ప్రసంగించారు. పాఠశాల భవనం నిర్మాణాలకి మొత్తం రు. 8,200 అయింది. అందులో రు. 1,700 ప్రజలు విరాళంగా ఇచ్చారు. సాంఘిక విద్యాప్రచారకుడు వందనసమర్పణ చేశారు.

సంగీత కళానిధి టి. వి. సుబ్బారావు మృతి

మదరాసు, సెప్టెంబరు 10: సంగీత కళానిధి శ్రీ టి. వి. సుబ్బారావు 68 వ ఏట నిన్న రాత్రి జనరల్ ఆస్పత్రిలో మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాం.

శ్రీ సుబ్బారావును మొదట రక్త నాళాలపోటు చికిత్సకు నిన్న సాయంత్రమే ఆస్పత్రిలో చేర్చారు. రాత్రి 10 గం దాటిన తర్వాత చనిపోయారు. శ్రీ సుబ్బారావు సంగీత అకాడమీకి అధ్యక్షుడుగానూ, హిందూ ఉన్నతపాఠశాల కార్యదర్శిగానూ వుంటున్నారు. వారికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కూతురులు వున్నారు.

లయన్సు క్లబ్ సేవ

మేయర్ తారాచరియన్ ప్రశంస

మదరాసు, సెప్టెంబర్ 10: లయన్సు క్లబ్ మదరాసులో జరిగిన సమాజసేవను మేయరు శ్రీమతి తారా చరియన్ ప్రశంసించారు.

ఈ నెల 7 తేదీ మైలాపూర్ లో నిర్మాణ, చెంబటివాళ్లి పాఠశాల, లిటిల్ సిస్టర్స్ హోంలోని 150 మంది పిల్లలకు మేయరు, లయన్సు క్లబ్ సభ్యులు సభ్యురాండ్రు కలిసి మిఠాయి, పలావు పంచిపెట్టారు. యూగవాణి పాఠశాల విద్యార్థి ఒకరు లయన్సు క్లబ్ అధ్యక్షునికి పూలమాల వేశారు.

చేనేత ఆర్థికసంస్థ ఏర్పాటు

ప్రగడ కొటయ్య సూచన

నిడుబ్రోలు, సెప్టెంబరు 8: చేనేత పరిశ్రమ, తిరిగిరి పారిశ్రామిక సహకార సంఘాలను కలిపి ఒక ఆర్థిక సంస్థను నెలకొల్పడం హర్షణీయమే కాని, అందుకు సంబంధించిన ఆర్థిక విషయాలను క్రొత్తగా పరిశీలించవలసిన అవసరమున్నందున ప్రస్తుతానికి "చేనేత ఆర్థిక సంస్థను" నెలకొల్పి, ఆ తరువాత ఆ సంస్థ తాలూకు కార్యకలాపములను విస్తృత పరచవచ్చునంటూ ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు.

"పారిశ్రామిక సహకారసంఘాలన్నిటికి కలిపి ఒక ఆర్థికసంస్థను నెలకొల్పడం హర్షణీయమే. కాని గత కొద్ది సంవత్సరాలుగా ఆలోచనలోనున్న "చేనేత ఆర్థిక సంస్థ" స్థాపనవిషయమై ఇంతవరకు ఒక నిర్ణయంలేదు. అనేక సందర్భాలలో నిర్ణయం జరిగిందని చెప్పడం, కాని చేప్పినమాట యింతవరకు కార్యరూపం దాల్చకపోవడం జరుగుతున్నది. ఒక క్రొత్త సంస్థ అవసరమైనందుకు ప్రభుత్వం తొందరగా నిర్ణయానికి రాకపోవడం సమంజసం. ఈ పరిస్థితులలో "ఒక కొలికి" కి వచ్చియున్న చేనేత ఆర్థిక స్థాపన సమీపించిన పారిశ్రామిక సహకార సంఘాలలో ముడిపెట్టడంవలన ఈ క్రొత్త ఆలోచనకు మరో రెండు సంవత్సరాలు పడుతుందేమోనన్న భయంకలగడం అసహజంకాదు."

"చేనేత పరిశ్రమ కీనాడు ప్రత్యేకంగా ఆర్థిక సంస్థ నిర్మాణం చేసినప్పటికీ, ప్రభుత్వం కావాలని నిర్ణయించినవాడు, ఆ సంస్థ తాలూకు నిబంధనలను సవరించి మిగిలిన పారిశ్రామిక సహకార సంఘాలకు పెట్టబడిని పనుకూర్చవచ్చును. కనుక చేనేత కాక ఆర్థికసంస్థను నెలకొల్పు విషయం ఇంకనూ ఆలోచనలో పెట్టక వెంటనే నిర్ణయం తీసుకోవడం అవసరం."

వినోబాజీ జన్మదినోత్సవం.

మదరాసు, సెప్టెంబరు 10: శ్రీ వినోభావే 64 వ జన్మదినోత్సవం 11 తేదీ సాయంత్రం 6 గం గోఖలే హాలు నందు జరుగుతుంది. సభకు శ్రీ ఇలక్ష జగన్నాథ్ అధ్యక్షతన వహిస్తారు. సర్వశ్రీ ఎస్. ఆర్. సుబ్రహ్మణ్యం, పి. జి. కరుణాకరమేనన్, యం. కళ్యాణసుందరం, ఎస్. వీరప్పన్ శ్రీమతులు నీలా దేవి రాసుసుబ్రహ్మణ్యం, ఎస్. విజయలక్ష్మి మాట్లాడుతారు.



ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ
లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమందు నివసించియుండి వారందరూ, పిల్లలుగాని, పెద్దవారుగాని మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము. ఆరోగ్యవంతులుండియే మనోల్లాసము నెలవగును. ఎలులైనా, మురికి ఆరోగ్యానికి విడువని ప్రమాదము. మనమెంత జాగ్రత్తగానున్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము. మురికిలో బ్యాక్టీరియా క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి ఆ క్రిములను తరిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిములనుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మిమ్మల్ను ఎంతో హాయిగానుంచును!

L 273-X 52 TL

లండన్‌లోని హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ వారిచే తయారు చేయబడినది

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6/7, Thambu Chetty St., Madras-1, Editor S. Sambha Prasad.